# తెల్లాపూర్ భూసేకరణ నోటిఫికేషన్ రద్దు

## తీర్పు వెలువరించిన హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ అవసరాల కోసం భూసేకరణ చేపడుతున్నారన్న అంశంపై స్పష్టత ఇవ్వకుండా 'టౌన్‌షిప్ ఏర్పాటు, భవిష్యత్ ప్రాజెక్టుల అభివృద్ధి పేరుతో జారీ చేసిన నోటిఫికేషన్ చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. మెదక్ జిల్లా రామచంద్రాపురం తెల్లాపూర్‌లో ప్రతిపాదిత టౌన్‌షిప్ నిమిత్తం 2006లో జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్, 2007లో జారీ చేసిన డిక్లరేషన్‌ను రద్దు చేసింది. రామచంద్రాపురం మండలం తెల్లాపూర్‌లో సర్వే నం.333, 334, 335, 341, 342, 343, 363, 364, 368లలో 92.39 ఎకరాల భూసేకరణ నిమిత్తం 2006 ఫిబ్రవరిలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ తెల్లాపూర్ 'జి'బ్లాక్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్‌తోపాటు మరికొందరు దాఖలు చేసిన ఆరు పిటిషన్‌లపై జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి విచారణ చేపట్టి ఇటీవల -6 లో

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్



# తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు..!

# ప్రతీక బతుకమ్మ..!

- ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పూల పండుగ..
- బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన పల్లెలు, పట్టణాలు..
- ఎంగిలి పూల బతుకమ్మతో తెలంగాణలో పండుగ శోభ సంతరించుకుంది..
- తెలంగాణ వ్యాప్తంగా ఆటపాటలతో సందడిగా మారిన తొలి రోజు వేడుకలు..
- తంగేడు, గునుగు, బంతి తదితర రంగు రంగుల పూలతో బతుకమ్మల అలంకరణ..
- బతుకమ్మ పాటలు, కోలాటాలతో మార్మోగిన పల్లెలు, పట్టణాలు..

-4లో

## ఓటు కోల్పోయిన ఒక్క పౌరుడినైనా ప్రజల ముందుకు తేగలరా?

### సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు ప్రశ్న



'సర్' ప్రక్రియపై కాంగ్రెస్ నేతలు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని, రాష్ట్రంలోని ఓటరు జాబితా నుంచి పేరు డిలీట్ అయిన ఒక్క ఓటరునైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల ముందుకు తీసుకురాగలరా? అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్టీ అన్ని విభాగాల కన్వీనర్లు, ముఖ్య నేతలు, రాష్ట్ర అధికార ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.

అనంతరం విలేకరులతో రామచందర్‌రావు మాట్లాడుతూ... "ఇటీవల పూర్తయిన సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అబద్ధాలను ప్రచారం చేస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే బోగస్ ఓట్లను తొలగించి పారదర్శకంగా నూతన జాబితాను రూపొందించింది. చనిపోయిన, డూప్లికేట్ అయిన, ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల ఏరివేతను తప్పుపట్టడం హాస్యాస్పదం. పైగా దీన్ని 'ఓటు చోరీ' అనడం ప్రజలను మోసగించడమే. ఇండియా కూటమి బృందంతో రాష్ట్రపతిని కలిసిన అనంతరం రాహుల్‌గాంధీ కొత్త అబద్ధాలకు తెరలేపారు. ఓటు చోరీ జరిగిందని రాష్ట్రపతి అంగీకరించారంటూ.. వారు చేసిన ప్రకటనలపై ఆధారాలు చూపాలని రాష్ట్రపతి కార్యాలయం అడిగింది. కానీ, సమర్పించేందుకు వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. ప్రధాని మోదీ పాలనపై విమర్శించడానికి ఏమీ లేకనే గతంలో రఫేల్, ఈవీఎం.. ఇప్పుడు ఓటు చోరీ అంటూ బద్నాం చేసే కుట్రలు పన్నుతున్నారు. గతంలో ఈవీఎంలను ప్రవేశపెట్టింది రాజీవ్ గాంధీయే. అప్పుడాయన నిర్ణయాన్ని భాజపా సమర్థించిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుపెట్టుకోవాలి" అని స్పష్టం చేశారు.

## మూడో వంతు నీరున్నా చాలు

### చేప పిల్లల పంపిణీకి కొత్త మార్గదర్శకాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** జల వనరుల్లో మూడో వంతు నీరున్నా వాటిలో చేప పిల్లలను వేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా జల వనరుల్లో 3 నుంచి 5 అడుగుల మేర విధిగా నీరు ఉండాలని నిర్దేశించింది. ఆరు నెలల పాటు నీటి నిల్వలు ఉంటాయని నీటిపారుదల శాఖ ధ్రువీకరించిన జలవనరుల్లోనే చేప పిల్లలను వేయాలని సూచించింది. మొదట్లో 50 శాతం వరకు నీరున్న వాటిలోనే పథకం ప్రారంభించాలని నిర్ణయించిన మత్స్యశాఖ.. తాజాగా గుత్తేదారుల ఒత్తిడి మేరకు నిబంధనలను -6 లో



# మహిళల ఐక్యత.. సామాజిక సమైక్యతకు

# ప్రతీక బతుకమ్మ..

- నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన సంబరాలు..!
- ప్రకృతి ఆరాధనకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ..
- యువతలో ఐకమత్యం.. సామాజిక సేవపై అవగాహన..
- సూరారం ఓం జెండా వద్ద ఉత్సాహంగా పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, కుత్బుల్లాపూర్ మండలం సూరారం ఓం జెండా వద్ద నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను జరుపుకున్నారు.. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయ పద్ధతిలో పాటలు పాడుతూ ఆడపడుచులు జరుపుకునే ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. మహిళల ఐకమత్యానికి, కుటుంబ బంధాలకు, సామాజిక సమైక్యతకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా నిలుస్తోంది.. -4లో



## ఓటరు నమోదు పెరిగితేనే

# భారీ మెజార్టీ

**హైదరాబాద్ పెన్ పవర్:** : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. దేశంలో జెన్‌జీ ఉద్యమాలకు మద్దతుగా రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే చేస్తున్న పోరాటాలను చూసి కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి యువత, పట్టభద్రులు సిద్ధంగా -6 లో



# తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు..!

# ప్రతీక బతుకమ్మ..!

- ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పూల పండుగ..
- బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన పల్లెలు, పట్టణాలు..
- ఎంగిలి పూల బతుకమ్మతో తెలంగాణలో పండుగ శోభ సంతరించుకుంది..
- తెలంగాణ వ్యాప్తంగా ఆటపాటలతో సందడిగా మారిన తొలి రోజు వేడుకలు..
- తంగేడు, గునుగు, బంతి తదితర రంగు రంగుల పూలతో బతుకమ్మల అలంకరణ..
- బతుకమ్మ పాటలు, కోలాటాలతో మార్మోగిన పల్లెలు, పట్టణాలు..
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఉత్సాహంగా వేడుకలు..
- బతుకమ్మ ఘాట్‌ల వద్ద నిమజ్జనంతో తొలి రోజు సంబరాలకు ముగింపు..



బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో బతుకమ్మ సంబరాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 10:** తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ పూల పండుగలో మొదటి రోజైన ఎంగిలి పూల బతుకమ్మను మహిళలు, చిన్నారులు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తొలి రోజున రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.. తెల్లవారుజాము నుంచే మహిళలు, చిన్నారులు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, వాటితో బతుకమ్మలను అందంగా పేర్చారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి స్థానికంగా లభించే పలురకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.. వాటి శిఖర భాగంలో పసుపు ముద్దతో చేసిన గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ దుస్తులు ధరించి, ఒకచోట చేరిన మహిళలు బతుకమ్మ చుట్టూ వలయాకారంలో నిలబడి జానపద గీతాలు ఆలపిస్తూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు..

## తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ..

ఆశ్వయుజ మాసానికి ముందు వచ్చే భాద్రపద అమావాస్య రోజున ఎంగిలి పూల బతుకమ్మతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయి.. ఆ తర్వాత రోజుకో ప్రత్యేకతతో తొమ్మిది రోజుల పాటు, తీరొక్క పేరుతో బతుకమ్మను కొలుస్తూ మహిళలు సంబరాలు చేసుకుంటారు.. చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేయడంతో పండుగ ముగుస్తుంది. బతుకమ్మ పండుగలో ప్రకృతిలో సహజంగా లభించే పూలకు విశిష్ట స్థానం ఉండటం తెలంగాణ ప్రజల ప్రకృతి ఆరాధనకు నిదర్శనంగా నిలుస్తుంది..

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బతుకమ్మ సంబరాలు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోనూ ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను మహిళలు, చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తమ ఇళ్ల వద్ద బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించిన అనంతరం సమీపంలోని బతుకమ్మ ఘాట్‌ల వద్దకు చేరుకుని ఆటపాటలతో సందడి చేశారు. సంప్రదాయ బతుకమ్మ పాటలతో పరిసర ప్రాంతాలు మార్మోగగా, మహిళల కోలాటాలు, సామూహిక వేడుకలు పండుగ శోభను సంతరించుకుంది.. చివరగా బతుకమ్మలను ఘాట్‌ల వద్ద నిమజ్జనం చేసి, గౌరమ్మకు భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు..

## మహిళల ఐక్యత.. సామాజిక సమైక్యతకు ప్రతీక..

బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న జానపద గీతాలు, పూజా విధానాలు, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే గొప్ప సాంస్కృతిక వారసత్వంగా బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రాంతం ఏదైనా, వయసుతో సంబంధం లేకుండా మహిళలు, చిన్నారులు కలిసికట్టుగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, రాష్ట్ర ప్రత్యేక సాంస్కృతిక వైభవానికి ప్రతిబింబంగా నిలుస్తోంది.. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబరాలు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా కొనసాగనున్నాయి..







సూరారం ఓం జెండా వద్ద బతుకమ్మ వేడుకలు..

# మహిళల ఐక్యత.. సామాజిక సమైక్యతకు

# ప్రతీక బతుకమ్మ..

- నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన సంబరాలు..!
- ప్రకృతి ఆరాధనకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ..
- యువతలో ఐకమత్యం.. సామాజిక సేవపై అవగాహన..
- సూరారం ఓం జెండా వద్ద ఉత్సాహంగా పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 10:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, కుత్బుల్లాపూర్ మండలం సూరారం ఓం జెండా వద్ద నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంబరాలను జరుపుకున్నారు.. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయ పద్ధతిలో పాటలు పాడుతూ ఆడపడుచులు జరుపుకునే ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. మహిళల ఐకమత్యానికి, కుటుంబ బంధాలకు, సామాజిక సమైక్యతకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా నిలుస్తోంది..



## యువతలో ఐకమత్య భావన..

ఈ సందర్భంగా నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు యువతలో ఐకమత్య భావనను పెంపొందించేందుకు ఇలాంటి సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.. నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ యువతలో ఐకమత్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కుప్ప సాయి కుమార్ గౌడ్, ఎం. శివ శాంత్ రెడ్డి, మోర విఘ్నేశ్వర్ రెడ్డి, భరత్, విక్కీ, ఎం. మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తెల్లాపూర్ భూసేకరణ నోటిఫికేషన్ రద్దు

-3 పేజి తరువాయి

తీర్పు వెలువరించారు. ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సేకరించిన భూమిలో ఎసైన్డ్ కావడంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా, మిగిలిన జి-బ్లాక్‌లోనిది పట్టా భూమి కావడంతో 594 ప్లాట్లను కొనుగోలు చేశారు. దీన్ని సేకరించడానికి అప్పటి హుడా జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్‌లో చట్టవిరుద్ధతలున్నాయని న్యాయమూర్తి పేర్కొన్నారు. టౌన్‌షిప్ ఏర్పాటు, భవిష్యత్తు ప్రాజెక్టుల అభివృద్ధి అంటూ భూసేకరణ ఉద్దేశం అస్పష్టంగా ఉందన్నారు. అంతేగాకుండా భూసేకరణ చట్టంలోని సెక్షన్ 5ఎ కింద విచారణ నామమాత్రంగా జరిగిందని వ్యాఖ్యానించారు. భూమి పూర్వాపరాలను పరిగణనలోకి తీసుకోకుండా, సరైన కారణాలను పేర్కొనకుండా పిటిషనర్ల అభ్యంతరాలను తిరస్కరించడం సరికాదన్నారు. అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించినట్లు చూపితే సరిపోదని, అవసరమైతే తదుపరి విచారణ జరిపి తగిన కారణాలతో నిర్ణయం వెలువరించాల్సి ఉందన్నారు. ఇదే భూసేకరణ నోటిఫికేషన్‌లో భాగమైన భూములకు చెందిన భూసేకరణను 2006 ఫిబ్రవరిలో రద్దు చేసిందని, అందువల్ల ఒకే నోటిఫికేషన్‌కు సంబంధించి లోపాలను గుర్తించినపుడు అదే పరిస్థితుల్లో ఉన్న ఇతర భూయజమానుల విషయంలో భిన్నమైన నిర్ణయం తీసుకోలేమన్నారు. భూసేకరణ నోటిఫికేషన్‌లను రద్దు చేస్తూ అవసరమైతే చట్టం నిర్దేశించిన ప్రకారం తిరిగి భూసేకరణ ప్రక్రియ చేపట్టవచ్చంటూ తీర్పు వెలువరించారు.

# మూడో వంతు నీరున్నా చాలు

-3 పేజి తరువాయి

మార్చి ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తోంది. రూ.133 కోట్లతో చేపట్టిన చేపపిల్లల పంపిణీ పథకానికి టెండర్లు గత నెలలో పూర్తయినా ఇప్పటి వరకు ప్రారంభించలేదు. వర్షాలు పడక, ప్రవాహాలు లేక 30 శాతం కంటే తక్కువ చెరువుల్లోనే 50 శాతం మేర నీరు ఉన్నట్లు నీటిపారుదల శాఖ వెల్లడించింది. దీంతో కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు చేప పిల్లల పంపిణీకి వెనకాడుతున్నారు. ఈ నేపథ్యంలో టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు ఉన్నతాధికారులను కలిసి పథకం ప్రారంభించకపోతే తాము నష్టపోతామని చెప్పి నిబంధనలను మార్చాలని కోరారు. దీనికి అనుగుణంగా మత్స్యశాఖ నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు ఇచ్చింది.

తాజా నిబంధనలకు అనుగుణంగా నీటి వనరులున్నట్లు ఆ శాఖ అధికారుల నుంచి కలెక్టర్లు జాబితాను తెప్పించుకోవాలి. ఆయా చెరువులను మత్స్యశాఖ అధికారులు పరిశీలించి ధ్రువీకరించిన తర్వాత చేప పిల్లల పంపిణీ ప్రారంభించాలి. కలుషితమైనవిగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకటించిన నీటి వనరుల్లో చేప పిల్లలను నిల్వ చేయవద్దు.

చేపపిల్లలను సంబంధిత గ్రామ పంచాయతీ, మత్స్యసహకార సంఘం ప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేయాలి. బిల్లుల దాఖలుకు ఆయా చెరువుల్లో నిల్వ చేసిన చేప పిల్లల సంఖ్యతో కూడిన తీర్మానాలుండాలి. ఆకస్మిక తనిఖీల కోసం ప్రాంతీయ నిఘా అధికారులకు ముందుగా సమాచారం అందించాలి.

సంఖ్యాపరంగా కాకుండా బరువు తూచే పద్ధతి ద్వారా మాత్రమే చేప పిల్లల పరిమాణాన్ని అంచనా వేయాలి. ఈ ప్రక్రియను వీడియో తీయాలి. ప్రతి నీటి వనరుకు మండల స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలి.

నిల్వ చేసిన తర్వాత చేప పిల్లలు మరణిస్తే స్థానిక మత్స్య సహకార సంఘం సభ్యులు సంబంధిత జిల్లా అధికారికి తెలియజేయాలి. ఆ అధికారి, గుత్తేదారుతో కలిసి నీటి వనరులను సందర్శించి మరణాల శాతాన్ని అంచనా వేయాలి. అసాధారణ మరణాలు సంభవిస్తే ఆ మేరకు గుత్తేదారు బిల్లులో కోత విధించాలి.

# ఓటరు నమోదు పెరిగితేనే భారీ మెజార్టీ

-3 పేజి తరువాయి

ఉన్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డికి మద్దతుగా ఆయన గెలుపు కోసం శనివారం ఖమ్మంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇప్పటి వరకు జిల్లాలో 20,287 మంది మాత్రమే ఓటు నమోదు చేసుకున్నారు. శాసనసభ స్థానాల పరిధిలో, మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఓటరు నమోదును ఉద్యమంలా చేపడితే సర్వోత్తమ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారు" అని భట్టి పిలుపునిచ్చారు.

మొదటి ప్రాధాన్య ఓటుతోనే విజయం: మంత్రి పొంగులేటి

ప్రతి మండలాన్ని యూనిట్‌గా తీసుకొని పార్టీ మండలాధ్యక్షుడు.. విద్యావంతులతో కలిసి గ్రామాల వారీగా పట్టభద్రులైన సానుభూతిపరులు, అభిమానులు, కార్యకర్తల ఓట్లు నమోదు చేస్తే వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓటుతోనే సర్వోత్తమ్ విజయం సాధిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో పోటీచేసిన తమ అభ్యర్థికి సానుభూతి ఉందని ఓ పార్టీ, ఈ స్థానం గెలిచి రెండేళ్లలో అధికారంలోకి వస్తామని మరో పార్టీ పగటి కలలు కంటున్నాయని ఎద్దేవా చేశారు. సర్వోత్తమ్‌కు పోటీ చేయడం ఇష్టలేదంటూ ప్రతిపక్షాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మూడు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, తమ అభ్యర్థి గెలవబోతున్నారని అన్నారు. ఇప్పటికే 75 వేల ఉద్యోగాల నియామకం చేపట్టామని, 14 వేల పోస్టుల భర్తీ చేస్తున్నామని, త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని ప్రకటించారు.

**మనకు ఎదురులేదని చాటాలి: మంత్రి తుమ్మల**

ఈ ఎన్నిక సర్వోత్తమ్‌రెడ్డికి సంబంధించినది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికగా పార్టీ శ్రేణులు గుర్తుంచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మనకు ఎదురులేదని ప్రతిపక్షాలకు చాటాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్‌నాయక్, కోరం కనకయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణగౌడ్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రాధిక..



హైదరాబాద్ పెన్ పవర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), మహిళా సాధికారత, ఐసీసీ విభాగాల సమన్వయంతో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్. రాధిక మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, శ్రమైక జీవన సౌందర్యం, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. దాదాపు వెయ్యి సంవత్సరాలుగా తెలంగాణలో బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. గతంలో నవాబులు, భూస్వాములు, దొరలు, పెత్తందారుల అకృత్యాలకు బలైన ఆడపడుచులను స్మరించుకుంటూ, మహిళల రక్షణను ఆకాంక్షిస్తూ తొమ్మిది రోజులపాటు గౌరమ్మను పూజించడం సంప్రదాయంగా వస్తోందన్నారు. ఈ ఏడాది నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, చెట్లు, జీవజాలాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సాహిత్య, సాంస్కృతిక విభాగం కన్వీనర్, తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేష్ భవాని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రజలకు, ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుందన్నారు. ప్రకృతిలోని చెట్లను, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకుంటే మానవాళికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పర్యావరణ విధ్వంసం వల్ల ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాలతో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులంతా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటూ తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కాపాడాలని సూచించారు. అనంతరం బతుకమ్మ పాటలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థినులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు. అందంగా పేర్చిన బతుకమ్మలకు సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన కొలనులో బతుకమ్మలను పాటలు పాడుతూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ చింతల రాకేష్ భవాని, డాక్టర్ రచన, అధ్యాపకులు జి. రవికుమార్, డాక్టర్ సురేఖ, డీఎస్ఎస్ఆర్ కృష్ణ, డాక్టర్ డి.వి. రావు, డాక్టర్ మాధవి, వీరారెడ్డి, డాక్టర్ నీలిమ, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ నర్సింగ్‌రావు, నరేందర్‌రెడ్డి, డాక్టర్ కరుణ, డాక్టర్ శంకర్, డాక్టర్ సురేష్‌నాయుడు, లిఖిత, కల్పన, ఈశ్వర్, సూపరింటెండెంట్ మంజుల, నరేందర్‌రెడ్డి, గణేష్, అంజయ్య, నరసింహ, సాయి, సునీత, జ్యోతి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ గీతాంజలి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కరెస్పాండెంట్ రెడ్డి శెట్టి నాగరాణి.ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో అంబరానంటిన సంబరాలు




హైదరాబాద్ పెన్ పవర్:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ గీతాంజలి పాఠశాల నందు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మేడం ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలు అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు చిన్నారులు పట్టు పరికిణీలు సాంప్రదాయ దుస్తులతో మెరిసిపోయారు తంగేడు గునుగు బంతిపూల తో రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలంటూ పాటలు పాడుతూ డీజే సప్పుల మధ్య ఆడి పాడారు దీంతో పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది ఈ సంబరాల్లో విద్యార్థినిలు తో పాటు ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు పిల్లలతో కలిసి బతుకమ్మ చుట్టు చేరి ఆటలాడుతూ పాటలు పాడుతూ సంతోషంగా గడిపారు గురు శిష్యుల మధ్య ఆత్మీయత అనుబంధాన్ని చాటుతూ చిన్నారులు సంస్కృతిక సాంప్రదాయాలపై మమకారం పెంపొందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రెడ్డిశెట్టి నాగరాణి, ప్రధానోపాధ్యాయురాలుకృష్ణవేణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ కొమ్మిడి నర్సిరెడ్డి మృతికి ఎమ్మెల్యే మందుల సామెల్ సంతాపం



హైదరాబాద్ పెన్ పవర్:

చౌళ్లరామారం గ్రామంలో నర్సిరెడ్డి భౌతికకాయానికి నివాళులు

అడ్డగూడూరు: మండలంలోని చౌళ్లరామారం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొమ్మిడి నర్సిరెడ్డి మృతి పట్ల తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నర్సిరెడ్డి మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నర్సిరెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ,ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, మోత్కూరు మున్సిపల్ చైర్మన్ సప్న సోమ నర్సయ్య, మోత్కూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ బాలరాజు, మోత్కూరు కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు, డాక్టర్ లక్ష్మీ నరసింహారెడ్డి, పేలపుడి మధు, సోమన్న, తోట మదన్మోహన్, నిమ్మనగోటి యాదరాములు, పురుగుల మల్లేష్, అల్లం వెంకన్న, గూడెల్లి యాదయ్య, తోట రవీందర్, మందుల సోమన్న, పూలపెల్లి రాజశేఖర్‌రెడ్డి, మధు, మందుల ప్రశాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గరీబ్‌పేటలో కార్డన్ అండ్ సెర్చ్

డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆపరేషన్
పాల్గొన్న సబ్ డివిజన్ పోలీస్ అధికారులు



హైదరాబాద్ పెన్ పవర్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సుజాతనగర్ మండల పరిధిలోని గరీబ్‌పేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 68 ద్విచక్ర వాహనాలు, 19 త్రిచక్ర వాహనాలను గుర్తించి, మొత్తం 87 వాహనాలపై చట్టప్రకారం జరిమానాలు విధించారు. అదేవిధంగా 30 ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ, గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఎన్‌డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు తగిన పర్యవేక్షణ వహించాలని కోరారు. కోడిపందాలు, పేకాట, జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ఓటీపీ, యూపీఐ మోసాలు, నకిలీ ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇటీవల నమోదైన కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పునరావృతంగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని, గ్రామంలో మతసామరస్యాన్ని కాపాడాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సిఐలు యాసీన్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సుమారు 120 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు నల్లపూసల గొలుసు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ పెన్ పవర్: మధ్యాహ్నం 03:00 గంటల సమయంలో వరంగల్ జి ఆర్ పి సిఐ శ్రీ వి. .నరేష్ కుమార్ ,సిబ్బంది డి. రాము, కె. దినేష్, ఆర్ పి ఎఫ్ / ఎస్ ఐ. జి. వెంకటేశ్వర్లు, హెచ్ సి. . ఎస్. .శ్రీనివాస్ మరియు ఆర్ పి ఎఫ్ - సిఐబి. సిబ్బంది ఏ ఎస్ ఐ ప్రభాకర్ రెడ్డి, హెచ్ సి. ఎన్ రమేష్ లతో కలిసి వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్-4 న్యూ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ సమీపాన తనిఖీలు చేస్తుండగా ఒక మగ వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అట్టి వ్యక్తిని విచారించగా తను తన పేరు వద్య చందు నాయక్ తండ్రి దేవ్ జా నాయక్, వయస్సు 38 సంవత్సరాలు, కులము. - ఎస్ టి. లంబాడ, వృత్తి కూలిపని, గ్రామము ఇంటి నెంబర్. 18-14-197/171/. ఏ , రవీంద్ర నాయక్ నగర్ కాలనీ, జనగాం. చార్మినార్, హైదరాబాద్. అట్టి వ్యక్తి నీ తనిఖీ చేయగా 35 గ్రాముల బంగారు నల్లపూసల గొలుసు విలువ అందాదా (3 లక్షల 50 వేల రూపాయలు) నిందితుడు వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో అనువ్రత్ ఎక్స్ప్రెస్ నందు దొంగిలించినది ఉండగా పంచుల సమక్షంలో ఒప్పుకోలు మరియు స్వాధీన పంచనామా ద్వారా అట్టి బంగారు నల్ల పూసల గొలుసు ను స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్ నిమిత్తం గౌరవ కోర్టుకు పంపనైనది.



# పారిశుద్ధ్య కార్మికులకు రామదండు కమిటీ చేయూత



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రామదండు కమిటీ నిర్వాహకులు



దుప్పట్లు భోజనం ప్యాకెట్లతో పారిశుద్ధ్య కార్మికులు

**గార్ల, పెన్ పవర్, అక్టోబర్: 10:** గ్రామ పారిశుద్ధ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అభినందిస్తూ మహాలయ అమావాస్యని పురస్కరించుకొని రామదండు 108 కమిటీ ఆధ్వర్యంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సర్పంచ్ బానోత్ పార్వతి నాయక్ తో కలిసి నిర్వాహకులు శనివారం దుప్పట్లు, భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. గార్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులకు దుప్పట్లు, భోజన ప్యాకెట్లను అందజేసి వారి సేవలను కొనియాడారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి దుప్పట్లు, భోజనం అందించిన రామదండు 108 కమిటీ సభ్యులకు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామపంచాయతీ సిబ్బంది రామదండు 108 కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పితృ మహాలయ అమావాస్య వేడుకలు



**గార్ల, పెన్ పవర్, అక్టోబర్: 10:** మహాలయ అమావాస్య పెత్ర మాసను పురస్కరించుకొని గార్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పితృ మాతృదేవతల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి పితృ దేవతల పేరు మీద ఐదు రకాల పదార్థాలను అర్చకులకు దానం చేశారు అనంతరం ఈ సందర్భంగా అర్చకులు అచ్యుత్ ఆచార్య మాట్లాడుతూ భాద్రపద మాసములో వచ్చే కృష్ణ పక్షమున మహాలయ పక్షము ప్రారంభం అవుతుందని. ఈ మహాలయ పక్షములో అమావాస్యని మహాలయ అమావాస్య , సర్వపితృ అమావాస్యగా పిలుస్తారని. ఈ సర్వపితృ అమావాస్య నాడు పితృ దోషము ఉన్నవారు తమ పితృదేవతలకు శార్ధ కర్మలు జరిపించాలని బ్రహ్మ పురాణం ప్రకారం ఈ మహాలయ పక్షము రోజులలో యమధర్మరాజు యమలోకములో ఉన్న ఆత్మలందరికి ఆహారం తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తాడని. మరణించిన వారి పిల్లలు లేదా వారసులు ఈ మహాలయ పక్షములో తమ పితృదేవతలకు పిండ ప్రధానం చేసి పితృదేవతలకు ఇష్టమైన పదార్థాలను దానం చేయడం ద్వారా పుణ్యంతో పాటు పెద్దల ఆత్మలు సంతోషించి సుఖ సంతోషాలను ప్రసాదిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో దువ్వా రామచంద్రు దబ్బా వెంకన్న పల్లా నర్సయ్య రాము సతీష్ కత్తి సురేష్ ఎడవల్లి ఉపేందర్ రడం వెంకన్న యాకమ్మ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గార్లను తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి




పంటలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**గార్ల, పెన్ పవర్, అక్టోబర్ 10:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో గార్ల మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ గార్ల మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ నాయకులు ఎండిపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా వర్షాలు లేక విత్తనాలు మొలకెత్తక, వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో వ్యవసాయ బోర్లు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గార్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని కోరారు. పంట రుణాలను మాఫీ చేయడంతో పాటు ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి కూలీ రేట్లు పెంచాలని, తాగునీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు మెదరమెట్ల గిరిప్రసాద్, ధూపాటి జనార్ధన్, ధరావత్ వీరన్న, భూక్యా హరినాయక్, బాదం రాజేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు





బతుకమ్మ వద్ద నృత్యాలు వేస్తున్న మహిళలు

**గార్ల, పెన్ పవర్ , అక్టోబర్ :10 :** దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైనా శనివారం గార్ల మండలంలో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. గార్ల మండంలోని అన్ని గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలలో మునిగినారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ఎంగిలి పూలబతుకమ్మ నుండి నవరాత్రులు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుపోకోవడానికి అత్యుత్సాహంగా సన్నాహాలు చేస్తారు. కొత్తగా పెండ్లి అయిన ప్రతి ఆడపడుచు, అత్తవారింటి నుండి తమ పుట్టింటికి వచ్చి ప్రకృతి వరంగా ఈకాలంలో అడివిలో అరుదుగా పూసే తంగేడు, గునుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మ జడపూలు, మందారపూలు.. గోరంటప్పూలు, రుద్రాక్షపూలు, తీరొక్క రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఊరులోని మహిళలందరు ఒకచోటకు చేరి బతుకమ్మ ఆటలు ఆడారు మండల కేంద్రంలో మొదటి రోజు మహిళలు మద్యాహ్నం పూట కడుపుకు ఎంగిలిపడి ఒకరోజు ముందుగా సేకరించిన తీరొక్క పూలతో ఎంగిలి బతుకమ్మ పేర్చిన. ఆడపడుచులు ప్రతిఇంటినుండి బతుకమ్మను నెత్తిన పెట్టుకుని సాయంకాలం స్థానిక శివాలయంలో చేరుకుని ఒకే చోట బతుకమ్మలనుంచి, బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ.. ఉయ్యాలో అంటు మహిళలు బతుకమ్మ పాటలు, ఆటలతో, కోలాటాలు ఆడి అన్ని బతుకమ్మలను పరమశివుని ఎదుట ఉన్న కోనేటిలో బతుకమ్మలను నిమజ్జనం చేసి ముత్తయిదువులు ప్రసాదాలు ఇచ్చిపుచ్చుకొని కార్యక్రమాన్ని పూర్తిచేశారు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో

సర్పంచ్ భానోత్ పార్వతి హాతిరాం నాయక్ బతుకమ్మల వద్ద మహిళలకు ఇబ్బందులు కలగకుండా కరెంట్ దీపాలతో భారీ ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన బతుకమ్మ పండుగ విశిష్టత గూర్చి వివరించారు. ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ జరీనా బేగం వార్డు సభ్యులు ఇమ్రాన్ సారయ్య తోడేటి శ్రీనివాస్. అధికసంఖ్యలో మహిళలు, పంచాయితీ సిబ్బంది, పిల్లలు, యువతీయువకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఎర్రజెండా ప్రభంజనం

**గార్ల, పెన్ పవర్, అక్టోబర్ 10:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో జరిగిన ఎన్నికల్లో ఏఐటీయూసీ బలపరిచిన ఎంప్లాయిస్ యూనియన్ సుమారు 6 వేలకుపైగా ఓట్లతో విజయం సాధించడం కార్మికులకు ఎర్రజెండాపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం గార్లలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. రాబోయే రోజుల్లోనూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు ఎంప్లాయిస్ యూనియన్, జేఏసీ చేపట్టే పోరాటాలకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అనంతరం టపాకాయలు పెంచి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గార్ల మండల అధ్యక్షుడు దుపాటి జనార్ధన్, కార్యదర్శి మెదరమెట్ల గిరిప్రసాద్, మండల నాయకులు భూక్య పూల్‌సింగ్, బాదం రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు జంపాల వెంకన్న, గిరిజన సమైక్య జిల్లా నాయకుడు భూక్య హరినాయక్, రైతు సంఘం నాయకులు ధరావత్ వీరన్న, లావుడియా భీముడు నాయక్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



బాణాసంచా పేల్చి సంబరాలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

# అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు







**గార్ల, పెన్ పవర్ , అక్టోబర్ :10:** దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైనా శనివారం గార్ల మండలంలో ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. గార్ల మండంలోని అన్ని గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలలో మునిగినారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ఎంగిలి పూలబతుకమ్మ నుండి నవరాత్రులు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుపోకోవడానికి అత్యుత్సాహంగా సన్నాహాలు చేస్తారు. కొత్తగా పెండ్లి అయిన ప్రతి ఆడపడుచు, అత్తవారింటి నుండి తమ పుట్టింటికి వచ్చి ప్రకృతి వరంగా ఈకాలంలో అడివిలో అరుదుగా పూసే తంగేడు, గునుగుపూలు, గుమ్మడిపూలు, సీతమ్మ జడపూలు, మందారపూలు.. గోరంటప్పూలు, రుద్రాక్షపూలు, తీరొక్క రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఊరులోని మహిళలందరు ఒకచోటకు చేరి బతుకమ్మ ఆటలు ఆడారు మండల కేంద్రంలో మొదటి రోజు మహిళలు మద్యాహ్నం పూట కడుపుకు ఎంగిలిపడి ఒకరోజు ముందుగా సేకరించిన తీరొక్క పూలతో ఎంగిలి బతుకమ్మ పేర్చిన. ఆడపడుచులు ప్రతిఇంటినుండి బతుకమ్మను నెత్తిన పెట్టుకుని సాయంకాలం స్థానిక శివాలయంలో చేరుకుని ఒకే చోట బతుకమ్మలనుంచి, బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ.. ఉయ్యాలో అంటు మహిళలు బతుకమ్మ పాటలు, ఆటలతో, కోలాటాలు ఆడి అన్ని బతుకమ్మలను పరమశివుని ఎదుట ఉన్న కోనేటిలో బతుకమ్మలను నిమజ్జనం చేసి ముత్తయిదువులు ప్రసాదాలు ఇచ్చిపుచ్చుకొని కార్యక్రమాన్ని పూర్తిచేశారు. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో సర్పంచ్ భానోత్ పార్వతి హాతిరాం నాయక్ బతుకమ్మల వద్ద మహిళలకు ఇబ్బందులు కలగకుండా కరెంట్ దీపాలతో భారీ ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన బతుకమ్మ పండుగ విశిష్టత గూర్చి వివరించారు. ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ

సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ జరీనా బేగం వార్డు సభ్యులు ఇమ్రాన్ సారయ్య తోడేటి శ్రీనివాస్. అధికసంఖ్యలో మహిళలు, పంచాయితీ సిబ్బంది, పిల్లలు, యువతీయువకులు పాల్గొన్నారు.

# శీతాకాలం ఉన్నట్టా..

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఈ ఏడాది శీతాకాలం ఛాయలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. సాధారణంగా నైరుతి రుతుపవనాల నిష్క్రమణతో వాతావరణంలో చలి పుంజుకోవాలి. కానీ, ఈ ఏడాది దానికి విరుద్ధంగా అక్టోబర్ ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలో శీతాకాలపు ఆనవాళ్లు లేకుండా పోవడానికి వాతావరణ మార్పులతో పాటు పాలకుల విధానపరమైన వైఫల్యాలే ప్రధాన కారణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నైరుతి రుతుపవనాల ఉపసంహరణ సమయంలోనే ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆదిలాబాద్‌లో 37 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీలు, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది తెలంగాణలో నైరుతి రుతుపవనాల కాలంలో ఏకంగా 17 శాతం వర్షపాత లోటు నమోదైంది. మొత్తం 615.5 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, అంతకంటే తక్కువగా వర్షాలు పడ్డాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో అయితే ఏకంగా 27 శాతం వర్షపాత లోటు నమోదు కావడం పట్టణాభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణను గాలికి వదిలేశారనేదానికి నిదర్శనం. ప్రకృతిలో వస్తున్న ఈ మార్పులపై పాలకులకు స్పష్టమైన ప్రణాళిక కొరవడింది. ఎల్ నినో పరిస్థితుల ప్రభావం ఉంటుందని భారత వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. కానీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం, పట్టణాల్లో గ్రీనరీని పెంచడంపై కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్న రాజకీయ నాయకులు, గ్రౌండ్ లెవెల్‌లో కాలుష్య నియంత్రణకు కఠినమైన చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. రుతుపవనాల నిష్క్రమణలో జాప్యం, వర్షపాత లోటు కారణంగా వాతావరణ సమతుల్యత దెబ్బతిన్నది. దీనివల్ల అక్టోబర్ నెలలోనే ప్రజలు తీవ్ర ఉక్కపోతతో, అసౌకర్య వాతావరణంతో అల్లాడిపోతున్నారు. శీతాకాలం జాడ లేకపోవడం వల్ల రాబోయే కాలంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి, వ్యవసాయ రంగానికి నష్టాలు తప్పవని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కన పెట్టి, వాతావరణ మార్పులను అరికట్టే దీర్ఘకాలిక విధానాలను అమలు చేయకపోతే.. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు.

# బాబు పవన్ విజయ్ ఒకే ఫ్రేమ్...ఏపీకి తమిళ సీఎం !

**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత విజయ్ తొలిసారి ఏపీకి అధికార పర్యటనకు వస్తున్నారు. ఆయన ఈ నెల 13న విజయవాడ టూర్ ఫిక్స్ అయిందని అంటున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో భేటీ అవుతారు అని తెలుస్తోంది. ముఖ్యంగా తెలుగు గంగ ఒప్పందం గురించి ఆయన కూటమి ప్రభుత్వంలో చర్చిస్తారు అని అంటున్నారు. అలాగే కృష్ణా జలాల వాటా గురించి చర్చ కూడా ఈ భేటీలో జరగనుంది అని అంటున్నారు.



**జల వివాదాలే అజెండా :**

ఏపీకి తమిళనాడుకు మధ్య నెలకొన్న జల వివాదాలను పరిష్కరించుకునే నిమిత్తం విజయ్ ఏపీకి వస్తున్నారు అని అంటున్నారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా తమిళనాడుకు నీటిని సరఫరా చేసే ఒప్పందం గతంలో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఏపీ నుంచి ప్రతీ ఏడాది 12 టీఎంసీల క్రిష్ణా జలాల నీటిని తమిళనాడుకు అందించాల్సి ఉంది. అయితే ఆ ఒప్పందం సక్రమంగా అమలు కావడం లేదన్నది తమిళనాడు అభ్యంతరంగా ఉంది. ఈ ఏడాది చూస్తే అక్టోబర్ 9 నాటికి కేవలం 2.251 టీఎంసీల నీరు మాత్రమే అందిందని చెబుతున్నారు. ఇంకా 9.749 టీఎంసీల నీరు తమిళనాడుకు సరఫరా కావాల్సి ఉంది. దాంతో తమకు ఒప్పందం మేరకు రావాల్సిన పూర్తి వాటా 12 టీఎంసీల నీటి కోసం తమిళ సీఎం విజయ్ ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చిస్తారు అని అంటున్నారు.

**డ్యాముల నిర్మాణం మీద :**

అంతే కాకుండా ఏపీ నుంచి తమిళనాడులోకి ప్రవహించే నదుల మీద ఏపీ ప్రభుత్వం డ్యాముల నిర్మాణం చేసేందుకు సిద్ధపడుతోంది అన్న దానిమీద కూడా తమిళనాడు ప్రభుత్వం అభ్యంతరం తెలియచేస్తోంది. ఈ విషయం మీద ముఖా ముఖీ చర్చల ద్వారా ఏపీ ప్రభుత్వంతో ఒక పరిష్కారం కనుగొనాలని విజయ్ చూస్తున్నారు అని అంటున్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు తరచూ ఒక మాట అంటున్నారు. కేంద్రం వద్ద కూడా ప్రతిపాదిస్తున్నారు. అదే నదుల అనుసంధానం. గోదావరి కావేరి సహా దక్షిణాది నదులు అన్నీ కూడా ఏకీకృతం చేస్తే కనుక దక్షిణాదిన అతి పెద్ద వాటర్ గ్రిడ్ ఏర్పడుతుందని శాశ్వతంగా అన్ని రాష్ట్రాలకు నీటి కొరత తీరుతుందని కూడా బాబు చెబుతున్నారు. దీని మీద కూడా విజయ్ ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చిస్తారు అని అంటున్నారు. ఏపీ తమిళనాడు ముఖ్యమంత్రుల మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరుగుతుందని ఈ సందర్భంగా అనేక అంతర రాష్ట్ర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని భావిస్తున్నారు. అంతే కాదు రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వైఖరితో పాటు మంచి సంబంధాలు నెలకొనేందుకు ఆస్కారం ఉంటుందని అంటున్నారు.

**పవన్ తో తొలిసారి :**

ఇదిలా ఉంటే ఏపీకి వస్తున్న విజయ్ ఉప ముఖ్యమంత్రి పవన్ తో తొలి భేటీ వేస్తారు అని అంటున్నారు. చంద్రబాబు ఈ మధ్య దక్షిణాది రాష్ట్రాల సమావేశం చెన్నైలో జరిగినపుడు వెళ్ళారు. అక్కడ అలా విజయ్ ని ఆయన కలుసుకున్నారు. పవన్ తో విజయ్ భేటీ అయితే జరగలేదు. దాంతో ఈసారి ఈ ఇద్దరూ కలసి ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తారు అని అంటున్నారు. ఈ ఇద్దరికీ ఒక పోలిక ఉంది. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ఒకరు ముఖ్యమంత్రిగా మరొకరు ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. దాంతో ఈ నెల 13న విజయ్ జరిపే అధికారిక పర్యటన మీద అందరి కళ్లు ఉన్నాయి.

# జగన్ కు ఈడీ షాక్.. అక్రమాస్తుల కేసులో అనూహ్య నిర్ణయం, రాజకీయం మారుతున్న సంకేతమా?



**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డికి ఎన్ఫోర్సుమెంటు డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. జగన్ పై నమోదైన అక్రమాస్తుల కేసులను రోజువారీగా విచారించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పదేళ్లుగా విచారణకు నోచుకోవడం లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. జగన్ తోపాటు నిందితులు అంతా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యేలా ఆదేశించాలని ఈడీ తన పిటిషన్ లో పేర్కొందని చెబుతున్నారు. సీబీఐ కోర్టులో 9 పిటిషన్లు పదేళ్లుగా పెండింగులో ఉన్నాయని ఈడీ తన పిటిషన్ లో పేర్కొంది. సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్లు తేలకపోవడంతో విచారణ ముందుకు కదలడం లేదని తెలిపింది. ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక ఆరోగ్యానికి హానికరమని ఈడీ పేర్కొంది.

**అనూహ్య నిర్ణయం**

పదేళ్లుగా విచారణకు నోచుకోని కేసుల విషయంలో ఈడీ దాఖలు చేసిన పిటిషన్ తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. సాధారణ న్యాయ ప్రక్రియలో భాగంగానే ఈడీ ఈ నిర్ణయం తీసుకుందా? లేక ఏమైనా రాజకీయ ప్రోద్బలం ఉందా? అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ అనుచిత లేదా అయాచిత లబ్ధి పొందారని సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో జగన్ రెడ్డి జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటూ బెయిలుపై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. జగన్ సీఎం అయిన తర్వాత ఆయనపై నమోదైన కేసుల విచారణ అటకెక్కిందని రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈడీ అనూహ్యంగా పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలని కోర్టుకు వెళ్లడం హాట్ టాపిక్ అవుతోంది.

**బీజేపీ ఆలోచన మారిందా?**

జగన్ రెడ్డికి వ్యతిరేకంగా ఈడీ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ఈ నిర్ణయం రాజకీయాల్లో మార్పు,చేర్పులకు సంకేతమా? అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం బలంగా ఉండటం, కూటమిలో కీలక భాగస్వామ్య పక్షాలు అయిన టీడీపీ, జనసేన అధినేతలు మాజీసీఎం అక్రమాస్తుల కేసుల విషయంలో సీరియస్ గా ఉండటం వల్లే ఈడీ తాజా నిర్ణయం తీసుకుని ఉంటుందని భావిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించేవారని, జగన్ రెడ్డితో ఉన్న రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం కూడా అప్పట్లో ఆయనపై నమోదైన కేసులను తొక్కిపెట్టిందని విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పుడు రాజకీయం మారడం, జగన్ ఇండి కూటమి వైపు చూస్తున్నారనే ప్రచారం నేపథ్యంలో తాజా నిర్ణయం హీట్ పుట్టిస్తోందని అంటున్నారు.

**వరుసగా ఈడీ అటాక్**

విపక్షం వైసీపీ లక్ష్యంగా ఇటీవల చోటుచేసుకున్న ఈడీ దాడులు, అరెస్టులే హాట్ టాపిక్ అవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఏకంగా వైసీపీ అధినేత జగన్ రెడ్డికి వ్యతిరేకంగా ఈడీ పిటిషన్ దాఖలు చేయడం రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తోందని అంటున్నారు. మద్యం కుంభకోణంతోపాటు మద్యం రవాణాలోనూ కుంభకోణం జరిగిందని, విదేశాలకు నిధులు మళ్లించారని వైసీపీ నేతలు రాజ్ కేసిరెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, కారుమూరి సునీల్ ను ఈడీ అరెస్టు చేసింది. అదే సమయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులను అరెస్టు చేసి జైలుకు పంపింది. అంతేకాకుండా మాజీ మంత్రి అంబటి రాంబాబుకు నోటీసులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేనట్లు ఏపీకి చెందిన కేసులపై ఈడీ దూకుడు పెంచడమే అనేక అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. ఈ పరిస్థితిని మరింతగా వేడెక్కించేలా తాజాగా జగన్ రెడ్డి కేసుల విషయంలో ఈడీ హైకోర్టుకు వెళ్లడం చర్చకు తావిస్తోంది.

# ఏమయ్యా బాలరాజు.. నీవల్ల జనసేనకు ఏం ప్రయోజనం?

**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** "ఏమిరా బాలరాజు... ఏమిరా నీవల్ల దేశానికి ఉపయోగం?" ఇది ఓ తెలుగు సినిమాలో పాపులర్ డైలాగ్. కానీ, ఇప్పుడు ఇదే డైలాగ్ ను కాస్త మార్చి రాసుకోవాల్సివస్తోంది. అవును, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వైఖరితో జనసేన పార్టీ తీవ్రంగా మదనపడుతోంది. ఎన్నికైన తొలి నెల నుంచే ఎమ్మెల్యేపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయని అంటున్నారు. తాజాగా ఆయన వ్యవహారశైలిపై మరోసారి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో జనసేన అధిష్టానం సీరియస్ అయిందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేపై వచ్చిన ఫిర్యాదుల పరిశీలనకు పార్టీ పరంగా హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన పార్టీ ఓ ప్రకటనలో తెలిసింది.



పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వ్యవహారశైలి తొలి నుంచి వివాదాస్పదంగానే ఉందని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. ఆయన కారణంగా నియోజకవర్గంలో పార్టీ రెండుగా చీలిపోయిందనే టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలో ఆయన కుటుంబ సభ్యుల పెత్తనం, గతంలో ఈ ఆరోపణలపై పార్టీ అధిష్ఠానం వివరణ తీసుకున్నా ఆయన వైఖరిలో మార్పు రాలేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేపై విచారణకు ఆదేశించినట్లు చెబుతున్నారు.

**పవన్ సీరియస్**

నీతి, నిజాయితీతో పార్టీని నడపాలని భావిస్తున్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సొంత పార్టీ ఎమ్మెల్యేలపై వస్తున్న ఫిర్యాదులు తలనొప్పిగా మారుతున్నాయని అంటున్నారు. పద్ధతిగా నడుచుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని పదేపదే చెబుతున్నా, పార్టీ ఎమ్మెల్యేలు మాట వినడం లేదని పవన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెబుతున్నారు. ఇక పోలవరం ఎమ్మెల్యే బాలరాజు వ్యవహార శైలిపై పవన్ పూర్తి అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలు, క్యాడర్ ను విస్మరించడం, కుటుంబ వివాదాలు రచ్చకెక్కడాన్ని పవన తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ వివాదాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించేందుకు ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా బాలరాజుపై చర్యలు ఉంటాయని అంటున్నారు.

**క్యాడర్ లో తీవ్ర అసంతృప్తి**

ఎమ్మెల్యే బాలరాజు వైఖరిపై జనసేన కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పార్టీ కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లాయి. ఆయన విజయం కోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకులను విస్మరించి కొత్తగా వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. పార్టీలో ప్రభుత్వ వ్యవహారాల్లో ఎమ్మెల్యే బంధువులపైనా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని చెబుతున్నారు. దీంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుకూల వర్గం, వ్యతిరేక వర్గం అన్నవిధంగా పార్టీ చీలిపోయిందని అంటున్నారు. పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజి కింద గిరిజనేతులకు ప్రభుత్వం కేటాయించే భూముల్లో ఎమ్మెల్యే అనుచరులు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు పత్రికల్లో కథనాలు రావడంపైనా పార్టీ సీరియస్ అయిందని అంటున్నారు. మొత్తంగా ఎమ్మెల్యేగా బాలరాజు గెలిచిన 28 నెలల్లో ఆయన వల్ల పార్టీకి ఎక్కువగా నష్టమే జరిగిందని అంటున్నారు. దీంతో ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# బ్యాలెట్ తో ఎన్నికలు



**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా కీలక ప్రకటన చేశారు. విజయవాడ వేదికగా పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను స్పష్టం చేశారు. ఈ దఫా స్థానిక సమరాన్ని బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించనున్నట్లు పునేఠా అధికారికంగా వెల్లడించారు. బ్యాలెట్ బాక్సుల లభ్యత, ముద్రణ, భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశామని, ఎన్నికల నిర్వహణకు కమిషన్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎస్ఈసీ ప్రకటన చేశారు. 2026 ఫిబ్రవరి నాటికి సిద్ధమయిన తుది ఓటర్ల జాబితానే ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు పునేఠా ప్రకటించారు. అర్హులైన కొత్త ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించేలా, డూప్లికేట్ ఎంట్రీలు లేకుండా పకడ్బందీగా ఈ లిస్టులను రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాల పునర్విభజన ప్రక్రియను ఎటువంటి తప్పిదాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు, ఇతర అంశాలపై సుప్రీంకోర్టులో నడుస్తున్న న్యాయపరమైన ప్రక్రియను కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని ఎస్ఈసీ తెలిపారు. సుప్రీంకోర్టు నుంచి తుది తీర్పు , స్పష్టమైన ఆదేశాలు వెలువడిన వెంటనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా బలగాల మోహరింపును దృష్టిలో ఉంచుకుని స్థానిక పోరును ఏకకాలంలో కాకుండా విడతల వారీగా నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల దశలను పక్కా ప్రణాళికతో చేపట్టేలా కసరత్తు చేస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల సమీక్షలో ఎన్నికల ఏర్పాట్లు, నిధుల సమీకరణ, సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అధికార యంత్రాంగం నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ప్రక్రియ చట్టబద్ధంగా సాగేలా గట్టి నిఘా ఉంచాలని పునేఠా స్పష్టం చేశారు. న్యాయస్థానం వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడమే తరువాయి.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించడంతో వచ్చే రెండు, మూడు నెలలు స్థానిక ఎన్నికల హంగామా కనిపించనుంది.

# 9 ప్రామాణిక జోన్‌లుగా భూ వినియోగం

**తిరుపతి అక్టోబరు 11: పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాలు, నగరాల్లో వ్యాపారాలు, నివాస గృహాలు, పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల ప్రక్రియలో ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృత నిబంధనలు తెస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కామన్ జోనింగ్ రెగ్యులేషన్స్–2026 ను అమల్లోకి తెచ్చింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న సంక్లిష్టమైన విభిన్న జోనింగ్ నిబంధనలను రద్దు చేసి, ఆధునిక అవసరాలకు తగినట్లుగా కేవలం 9 ప్రామాణిక జోన్‌లుగా భూ వినియోగాన్ని క్రమబద్ధీకరించారు. ఈ నూతన విధానంలో అత్యంత కీలకమైన అంశం నెగిటివ్ లిస్ట్ విధానాన్ని ప్రవేశపెట్టడం. గతంలో ఒక నిర్దిష్ట భూమిలో ఏ నిర్మాణానికి అనుమతి ఉందో తెలుసుకోవడానికి పౌరులు, డెవలపర్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు నెగిటివ్ లిస్ట్ ద్వారా సదరు జోన్‌లో ఖచ్చితం ప్రోహిబిటెడ్ కార్యకలాపాలు మినహా, మిగిలిన అనుకూల ప్రాజెక్టులన్నింటికీ ఆటోమేటిక్‌గా అనుమతులు లభించే వీలుంది. ఈ పారదర్శక విధానం వల్ల అధికారులు నిబంధనల పేరుతో చేసే అనవసర ఆటంకాలకు, అవినీతికి శాశ్వత చెక్ పడనుంది. ఈ కొత్త జోనింగ్ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఇటీవలే సమగ్రంగా సవరించిన 'ఏపీ బిల్డింగ్ రూల్స్'ను కూడా ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. 24 మీటర్లు , అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను 'హైరైజ్' భవనాలుగా పరిగణిస్తూ, వాటికి అవసరమైన ఫైర్, పర్యావరణ అనుమతులను డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఒకే గొడుగు కిందకు తెచ్చారు. అంతేకాకుండా, పెద్ద నివాస, వాణిజ్య కాంప్లెక్స్‌లలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు, 50 మంది కంటే ఎక్కువ ఉద్యోగులున్న ఆఫీసుల్లో పిల్లల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని నిబంధనల్లో భాగం చేశారు. ఈ జోనింగ్ సంస్కరణల వల్ల గృహ నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపిరి అందడమే కాకుండా, విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరింత మెరుగవుతుంది. సుదీర్ఘకాలంగా మాస్టర్ ప్లాన్లు, భూ వినియోగ మార్పిడుల వివాదాల్లో చిక్కుకున్న భూములకు స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తి వ్యాపారం, మౌలిక వసతుల కల్పన వేగవంతం కానున్నాయి

# అరకుకు చిన్న శ్రీను...కుమార్తెకు టికెట్ ?

**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** కాంగ్రెస్ వైసీపీలలో దశాబ్దాల పాటు పనిచేసి ఆల్ ఆఫ్ సడెన్ గా టీడీపీలోకి వెళ్ళిన సీనియర్ నాయకుడు, విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చిన్న శ్రీనుకు టీడీపీ అధినాయకత్వం కీలక పదవిని ఇచ్చింది. ఆయనను అరకు పార్లమెంట్ టీడీపీ పరిశీలకుడిగా నియమించింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన పార్టీని అక్కడ పటిష్టం చేయడం నాయకత్వాన్ని కో ఆర్డినేట్ చేసుకుంటూ విజయం దిశగా నడిపించడం కోసం ఈ బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో పాడేరు, అరకు, సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో చాలా వరకూ ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలో ఉండడంతో చిన్న శ్రీను రాజకీయ అనుభవం దృష్ట్యా ఈ బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు.

**హర్షం వ్యక్తం అయినా :**

ఇదిలా ఉంటే చిన్న శ్రీనుకు టీడీపీలో చేరిన నెల రోజులకే ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో పరిశీలకుడి బాధ్యత అంటే కీలకమే కాదు గౌరవంగా అనుచరులు భావిస్తున్నారు. టీడీపీలో తమ నాయకుడికి తగిన గుర్తింపు దక్కిందని వారు అంటున్నారు. అయితే విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా చిన్న శ్రీనుని నియమిస్తారు అని అంతా భావించారు. కానీ ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ దశలో నాయకత్వం మార్పు అన్నది చేయకుండా తగిన సమయంలోనే నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా చిన్న శ్రీను సేవలను పార్టీ ఉపయోగించుకుంటుంది అనడానికి నిదర్శనంగా ఆయనకు దక్కిన పదవి అని గుర్తు చేస్తున్నారు. అయితే చిన్న శ్రీను వరకూ బాగానే ఉన్నా విజయనగరం జిల్లాలో పార్టీలో ఆయన ప్రభావం ఎంత ఆయన వెంట వచ్చిన అనుచరులకు ఏ విధంగా అకామిడేషన్ కల్పిస్తారు, అన్నింటికీ మించి ఆయన వారసురాలు అయిన కుమార్తెకి టికెట్ దక్కుతుందా లేదా అన్న చర్చ అయితే సాగుతోంది.

**రెండు చోట్ల పోటీ :**

ఇక విజయనగరం కార్పొరేషన్ మేయర్ పదవి కోసం జనసేన గట్టిగా ప్రయత్నం చేస్తోంది. పొత్తులో భాగంగా కేటాయిస్తారు అని ముమ్మరంగా ప్రచారం సాగుతోంది. మరో వైపు చూస్తే మేయర్ జనసేనకు పోతే టీడీపీకి జిల్లా పరిషత్ పీఠం ఉంటుందని అంటున్నారు. ఈ పీఠం కోసం కూడా పలువురు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో ఎవరికి ఈ అభ్యర్థిత్వం దక్కుతుందన్నది చర్చగా ఉంది. మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు తన వారసుడి కోసం ఈ పదవి మీద ఫోకస్ పెట్టారు అని అంటున్నారు. అలాగే పలువురు సీనియర్ నేతల దృష్టి కూడా ఉంది. మరి చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర కూడా ఈ పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారు అని అంటున్నారు. మరి ఆమెకు టికెట్ ఇస్తారా లేదా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది.

**సముచిత స్థానం :**

అయితే స్థానిక సంస్థల ఎన్నికలు టీడీపీకి చాలా ముఖ్యం. కూటమి నూరు శాతం స్ట్రైక్ రేటు తో సక్సెస్ కొట్టాలని చూస్తోంది. అసంతృప్తులకు తావు లేకుండా మూడు పార్టీలు ముందుకు సాగాలని అనుకుంటున్నాయి. దాంతో మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారని అంటున్నారు. ఇక టీడీపీలో చేరిన చిన్న శ్రీను బృందానికి కూడా సముచిత స్థానం ఉంటుందని అంటున్నారు. అందుకే చిన్న శ్రీనుకు పదవి ఇచ్చారని చెబుతున్నారు. దాంతో ఆయన కుమార్తె పోటీ చేస్తారా లేదా అన్నది అయితే చర్చగా ఉన్నా కొద్ది రోజులలో జవాబు వస్తుందని అంటున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# విదేశీ గడ్డపై -మేయర్-గా బరిలోకి.. తెలుగు మహిళ ప్రచారం వేరే లెవల్!




విదేశీ గడ్డపై తెలుగు మూలాలున్న నాయకులు తమ రాజకీయ నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో కెనడాలోని ప్రముఖ నగరమైన -మిస్సెస్సాగా- మేయర్ పదవి కోసం పోటీపడుతున్న ఆంధ్రా మూలాలున్న ప్రవాస భారతీయురాలు(ఎన్నారై), తెలుగు వనిత దీపికా దమెర్ల తన వినూత్న ప్రచార శైలితో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సాధారణ రాజకీయనాయకుల శైలికి భిన్నంగా, బాలీవుడ్ సూపర్‌హిట్ పాటను తన ఎన్నికల హామీకి అనుగుణంగా మార్చి పాడుతూ రూపొందించిన ఒక ప్రచార వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో జన్మించి కెనడా పౌరసత్వం పొందిన దీపికా దమెర్ల, ఓటర్లను ఆకట్టుకునేందుకు క్లాసిక్ బాలీవుడ్ పాట --క్యా హువా తేరా వాదా-- ట్యూన్‌ను ఎంచుకున్నారు. ఇటీవల జరిగిన వేడివేడి మేయర్ ఎన్నికల డిబేట్ అనంతరం --ఈ స్పైసీ డిబేట్ తర్వాత మీకో చిన్న రిఫ్రెష్‌మెంట్-- అంటూ ఆమె -శ వేదికగా ఈ క్లిప్‌ను షేర్ చేశారు. పాటలోని లిరిక్స్‌ను స్థానిక ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యలకు అనుగుణంగా మార్చి పాడటం ద్వారా.. తాను మేయర్‌గా గెలిస్తే నగర ప్రజలపై ఆస్తి పన్నుల భారాన్ని పెంచబోనని అద్భుతంగా హామీ ఇచ్చారు.పాట ముగింపులో -ఏ సిటీ దట్ వర్క్స్- అనే క్యాంపెయిన్ నినాదంతో పాటు... తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలపాలని దామెర్ల దీపిక ఓటర్లను అభ్యర్థించారు. కెనడాలో పెరిగిపోతున్న జీవన వ్యయం దృష్ట్యా ఆందోళన చెందుతున్న సామాన్య పౌరులకు తమ భాష, పాప్ కల్చర్‌కు చెందిన క్లాసిక్ మెలోడీ ద్వారా సీరియస్ పొలిటికల్ మెసేజ్‌ను అందించడం ఓటర్లతో సులభంగా మమేకం అవ్వడానికి తోడ్పడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సృజనాత్మక ఆలోచన వినోదాన్ని అందిస్తూనే కీలకమైన ఎన్నికల హామీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది.

కెనడా స్థానిక ప్రభుత్వంలో దీపికా దమెర్ల సుపరిచితమైన నాయకురాలు. టొరంటో విశ్వవిద్యాలయం నుంచి వీదూ ఫైనాన్స్ పూర్తి చేసిన ఆమె రాజకీయాల్లోకి రాకముందు కార్పొరేట్ బ్యాంకింగ్‌లో పనిచేయడంతో పాటు సొంతంగా వ్యాపారాన్ని కూడా నిర్వహించారు. అనంతరం 2018లో మిస్సెస్సాగా వార్డ్-7 నుంచి సిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అంతకుముందు మిస్సెస్సాగా ఈస్ట్-కుక్స్‌విల్లె నుంచి 7 సంవత్సరాలు ప్రొవిన్షియల్ పార్లమెంట్ సభ్యురాలిగా (ఎంపీపీ), ఒంటారియో రాష్ట్ర ఆరోగ్యం మరియు సీనియర్స్ వ్యవహారాల మంత్రిగా సేవలు అందించారు. ఆ సమయంలో స్థానిక ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.ఇటీవలి కాలంలో పాప్ కల్చర్, సినిమా పాటల ఆధారంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం రాజకీయాల్లో ట్రెండ్‌గా మారింది. గతంలో న్యూయార్క్ సిటీ మేయర్ రేసులో జోహ్రాన్ మమ్‌దానీ కూడా ఇదే తరహాలో బాలీవుడ్ శైలి వీడియోలతో ప్రచారం చేసి గుర్తింపు పొందారు. ఇప్పుడు అదే పంథాలో దీపికా దమెర్ల రూపొందించిన ఈ ప్రచార చిత్రం అక్కడి భారతీయ కమ్యూనిటీతో పాటు స్థానిక ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రవాసంలో ఉన్నా కానీ.. మన సాంస్కృతిక అంశాలను మమేకం చేస్తూ.. ఆస్తి పన్ను పెంపు ఉండదనే భరోసాతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి దీపిక వేస్తున్న అడుగులు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

# ట్రెండీ టాక్: రజనీకి శాంతి యోగం.. భార్యకు రాజకీయ యోగం?




సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయారంగేట్రం చేయకుండానే, మిడిల్ డ్రాప్ అయ్యారు. ఆయన మనస్తత్వానికి తగ్గట్టుగా -శాంతి యోగం- సిద్ధించిందని ప్రత్యర్థులు మాట్లాడుకున్నారు. అయితే రజనీకాంత్ సతీమణి లతా రజనీకాంత్ ప్రయత్నాలు చూస్తుంటే కచ్చితంగా ఆ కుటుంబం నుంచి రాజకీయారంగేట్రం ఖాయమైనట్టేనన్న చర్చా సాగుతోంది.సూపర్‌స్టార్ రజనీకాంత్ సతీమణి లతా రజనీకాంత్ తాజాగా నిర్వహించిన సమావేశాలు సామాజిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తన ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన -భారత్ సేవా- ప్లాట్‌ఫామ్ గురించి లతా రజనీకాంత్ ఆసక్తికర విషయాలను షేర్ చేసారు. భారతీయ సాంప్రదాయ జ్ఞాన వ్యవస్థను పెంపొందించడం, బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తోంది. ప్రాచీన భారతదేశ విజ్ఞానం, సాంస్కృతిక మూలాలు .. సాంప్రదాయ విలువలను ఆధునిక విద్యా విధానంతో జోడిస్తూ సమాజ సంక్షేమానికి తోడ్పడేలా భారత్ సేవా ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోందని లతాజీ పేర్కొన్నారు.భారతదేశానికి చెందిన గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని.. విద్యారంగ మూలాలను పరిరక్షించడంలో భారత్ సేవా ప్లాట్‌ఫామ్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రాచీన విజ్ఞానాన్ని భావితరాలకు అందిస్తూ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఈ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోంది. అయితే లతా రజనీకాంత్ ఇటీవలి పర్యటనలు కేవలం సామాజిక, సాంస్కృతిక పరిధి దాటి రాజకీయ రంగును కూడా పులుముకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఆమె మకాం వేసి పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలతో సమావేశమవ్వడం జాతీయ స్థాయిలో ఆసక్తిని రేకెత్తించింది.ఢిల్లీలో జరిగిన ఈ భేటీల నేపథ్యంలో లతా రజనీకాంత్‌కు సంబంధించి ఒక కీలక వార్త వైరల్‌గా మారింది. లతా రజనీకాంత్ త్వరలోనే పార్లమెంట్ ఎగువ సభ అయిన రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఆమెను -రాష్ట్రపతి కోటా- కింద నామినేటెడ్ సభ్యురాలిగా రాజ్యసభకు పంపేందుకు యోచిస్తున్నట్లు సమాచారం. వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులను రాష్ట్రపతి కోటాలో ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా లతా రజనీకాంత్ పేరు పరిశీలనకు వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ పరిణామాల వెనుక తమిళనాడు రాజకీయ సమీకరణాలు కూడా ముడిపడి ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాట తమ పార్టీ ఉనికిని మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ).. రజనీకాంత్ కుటుంబాన్ని రాజకీయంగా దగ్గరకు తీసుకునే వ్యూహంలో భాగమే ఇదని ప్రచారం జరుగుతోంది. సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు తమిళనాడు వ్యాప్తంగా ఉన్న అపారమైన అభిమాన బలాన్ని, క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయన కుటుంబాన్ని రాజకీయ సమీకరణాల్లోకి తీసుకురావడం ద్వారా రాష్ట్రంలో పార్టీ ప్రభావాన్ని పెంచుకోవాలని కాషాయ పార్టీ వ్యూహరచన చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి.

సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నా.. ఆయన సతీమణి లతా రజనీకాంత్ ఈ పరిణామంతో నేరుగా జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజ్యసభ ఎంపీ స్థానం కోసం బీజేపీ అధిష్ఠానంతో సంప్రదింపులు జరిగాయనే ప్రచారం సాగుతున్నా.. అటు లతా రజనీకాంత్ వైపు నుంచి గానీ... ఇటు భారతీయ జనతా పార్టీ నాయకత్వం నుంచి గానీ దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. భారత్ సేవా ద్వారా సాంస్కృతిక రంగంలో సాగిస్తున్న సేవలతో పాటు ఈ పొలిటికల్ ఎంట్రీ ఊహాగానాలు ఇప్పుడు తమిళనాట హాట్ టాపిక్‌గా మారాయి.

# సీజేపీకి కొత్త సారథి...జంతర్ మంతర్ కంటిన్యూ



జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసన కార్యక్రమాలను అడ్డుకోవాలని ఢిల్లీ పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అందులో చాలా వరకూ సక్సెస్ అయ్యారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేని ఏకంగా విమానంలో ఢిల్లీ ఎయిర్ పోర్టుకు వస్తూండగానే అరెస్టు చేశారు. ఆయనతో పాటు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా వంటి కీలక నేతల అరెస్టులతో సీజేపీ జంతర్ మంతర్ నిరసనలకు బ్రేక్ పడతాయని భావించారు. కానీ అనూహ్యంగా సీజేపీ నిరసనలకు కొత్త సారధిని సిద్ధం చేశారు. తన అరెస్ట్ ఉంటుందని ముందే ఊహించిన అభిజిత్ దీప్కే తమ పార్టీకి చెందిన ఒక కీలక నేతకు జంతర్ మంతర్ నిరసనలు నిర్వహించే బాధ్యతలు అప్పగించారు. ఆయన ఎవరో కాదు 35 ఏళ్ల అజింక్య షిండే.

**ఆప్ లో కీలక నేతగా :**

ఇంతకీ అజింక్య షిండే ఎవరు అన్నది చూస్తే ఆయన ఆప్ మాజీ నేతగా చెబుతున్నారు. ఆయనకు రాజకీయ పరంగా అనుభవం ఉంది. అంతే కాదు ఆమ్ ఆద్మీ పార్టీ యువజన విభాగంలో మహారాష్ట్ర కన్వీనర్‌గానూ గోవా సహ ఇన్‌చార్జిగా గతంలో పనిచేసి ఉన్నారు. ఇక పనిచేశారు. ప్రస్తుతం అజింక్య షిండే సీజేపీలో సంస్థాగత వ్యవహారాలను సమన్వయం చేసే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దాంతో ఆయన భుజ స్కందాల మీదనే జంతర్ మంతర్ సీజేపీ నిరసన బాధ్యతలను అభిజిత్ దీప్కే చాలా వ్యూహాత్మకంగా పెట్టారు. దాంతో కాస్త లేట్ అయినా సీజేపీ నిరసనలు అయితే జంతర్ మంతర్ వద్ద ప్రారంభం కాబోతున్నాయని అంటున్నారు.

**సీజేపీ 2.0 :**

జంతర్ మంతర్ వద్ద సీజేపీ 2.0 నిరసనలకు శ్రీకారం చుడుతోంది. గతంలో ఏకంగా ఒక కేంద్ర మంత్రి రాజీనామాను చేయిచి సక్సెస్ అయిన సీజేపీకి ఇది మరో సవాల్ గా మారింది. అందుకే సీజేపీ కూడా ఎక్కడా తగ్గేది లేదని చెబుతోంది. అభిజిత్ దీప్కే అయితే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి తీరాల్సిందే అని అంటున్నారు. ఒక వ్యక్తి కోసం ఇంతమందితో యుద్ధమా అని ఆయన మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మోడీ అమిత్ షా ఇద్దరూ దేశ ప్రజలతో యుద్ధానికి సిద్ధపడుతున్నారని కూడా దీప్కే హాట్ కామెంట్స్ చేసారు.

**కోట్ల ఓట్లు గల్లంతు :**

అయితే కోట్ల ఓట్లు దేశంలో గల్లంతు అయ్యాయని, ప్రజాస్వామ్యయుతంగా పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలు జరాగ్దం లేదని ఆయన మండిపడుతున్నారు. మరో వైపు చూస్తే విమానంలో అరెస్ట్ చేసిన అభిజిత్ దీప్కేని ఢిల్లీలోని ఒక రహస్య ప్రదేశానికి తీసుకుని వెళ్లారని చెబుతున్నారు. ఆయనతో పాటు సీజేపీ కీలక నేతలను కూడా ఢిల్లీలో ఆరు చోట్ల ఏర్పాటు చేసిన నిర్భంధ కేంద్రాలకు తరలించారని అంటున్నారు.

**ఆంక్షలు ఎన్నాళ్ళు :**

మరో వైపు చూస్తే అక్టోబర్ 10వ తేదీ ఒక్క రోజున మాత్రం ఢిల్లీ మొత్తం ఆంక్షలు పెట్టారు. రవాణా మొబైల్ ఇంటర్నెట్ వంటి వాటి మీద ఆంక్షలు కొనసాగాయి. అయితే ఎన్ని రోజులు ఈ ఆంక్షలు పెడతారు అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్క రోజు మాత్రమే వీటిని అమలు చేయగలరని అంటున్నారు. ఆ తరువాత అయినా వీటిని సడలిస్తే అపుడు జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనలు జరిగి తీరుతాయని చెబుతున్నారు. ఇప్పటికే జంతర్ మంతర్ వేదిక వద్దకు చేరుకోవడానికి యువత పెద్ద ఎత్తున తరలి వస్తున్న నేపథ్యం ఉంది. దానిని అడ్డుకోవడం అంటే ఒక్క రోజులో అయ్యే పని కాదని కూడా అంటున్నారు.

**కేజ్రీవాల్ సైతం :**

మరో వైపు సీజేపీ నిరసనలు మొదలయ్యేలోగా ఆప్ అధినేత కేజ్రీవాల్ జంతర్ మంతర్ వద్ద కుటుంబంతో సహా వచ్చి నిరవధిక దీక్షలకు సిద్ధపడతారని అంటున్నారు. సీఈసీ రాజీనామా చేసేంతవరకూ తన దీక్ష ఆగదని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీ పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని ఆయన ఫైర్ అయ్యారు. ఆందోళనలు నిరసనలు జరపడం ప్రజా స్వామిక హక్కుగా ఆయన చెబుతున్నారు. దీనికి కూడా అనుమతించకుండా చేయడం ఏ వైఖరి అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

# జంతర్ మంతర్ లో ఏం జరుగుతుంది ?



ఓట్ల నమోదులో అవకతవకలను ప్రశ్నిస్తూ కేంద్ర ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు చేరాయి. గత సెప్టెంబరు చివరి వారం నుండి మొదలయిన నిరసనలు ప్రస్తుతం తారాస్థాయికి చేరాయి. ఎఐఎస్ఎ, ఎస్ఎఫ్ఐ, యువజన కాంగ్రెస్, మరియు ఇతర పౌర సమాజం సంఘాలు, వాటి సభ్యులు యోగేంద్రయాదవ్, ప్రశాంత్ భూషన్, అంజలీ భరద్వాజ్ తదితరులు ఈ ఆందోళనలలో పాల్గొంటున్నారు.ఈ నేపథ్యంలో ఈ రోజు జంతర్ మంతర్ వద్ద నిరసనలకు సీజేపీ అధినేత అభిజీత్ దీప్కే నేతృత్వంలో పిలుపునిచ్చారు. దీంతో అక్కడ నిరసనలకు అనుమతులు నిరాకరిస్తూ పోలీసులు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు విధించారు. అనుమతులు లేని నిరసనలు చట్ట విరుద్ధం అని, ప్రజా భద్రత, ట్రాఫిక్, గత అనుభవాల నేపథ్యంలో ఆందోళనలకు అనుమతులు ఇవ్వడం లేదని పోలీసులు చెబుతున్నారు.నిరసనలకు పిలుపు నేపథ్యంలో జంతర్ మంతర్ ప్రాంతం అంతా బారికేడ్లతో దిగ్భంధం చేశారు. దాదాపు 25 వేల నుండి 40 వేల మంది పోలీసులను మోహరించినట్లు తెలుస్తుంది. డ్రోన్లు, బాడీ క్యామ్ లను వినియోగిస్తున్నారు. దాద్పు 45 మెట్రో స్టేషన్లలోకి ఎవరూ ప్రవేశించకుండా మూసివేశారు. ఢిల్లీకి వచ్చే 250 రైళ్లను రద్దు చేశారు.జంతర్ మంతర్ చుట్టూ నాలుగు కిలోమీటర్ల పరిధిలో మొబైల్ ఇంటర్ నెట్ సేవలను నిలిపివేశారు. అనేక కళాశాలలలో పరీక్షలను వాయిదా వేశారు. పాఠశాలలు అన్నీ ఆన్ లైన్ కు మారిపోయాయి. గత రాత్రి నుండి వేల మందిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం, అరెస్టు చేయడం చేస్తున్నారు. రైళ్లు, బస్సులు, విమానాలు, కార్లు, ఇతర వాహనాలను తనిఖీ

చేస్తూ పోలీసులు అనుమానితులను అరెస్టు చేస్తున్నారు.'ఇది ప్రజాస్వామ్య పోరాటం. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు ఈ ఆందోళనలు ఆగవు. మోదీ, అమిత్ షాలు ఏమైనా చేయొచ్చు. కానీ మేము ఏం చేసినా ఆగము' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అంటున్నాడు. జ్ఞానేష్ కుమార్ క్రిమినల్. అతనిని అరెస్టు చేయాలి. విచారించాలి అని టీఎంసీ నేత మహువా మొయిత్రా డిమాండ్ చేస్తున్నాడు.

'దేశంలో బీజేపీకి ఓట్లు వేయని వారి ఓట్లను తొలగిస్తున్నారు. నేను నా కుటుంబంతో పాటు జంతర్ మంతర్ కు వెళ్తాను' అని ఆప్ అధినేత,

మాజీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ అంటుండగా, 'జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేస్తేనే దేశంలోని యువత వెనక్కి తగ్గుతుంది. జంతర్ మంతర్ 2.0 జరిగి తీరుతుంది' అని సీజేపీ అధినేత అభిజీత్ దీప్కే స్పష్టం చేస్తున్నాడు.ముఖ్యంగా జంతర్ మంతర్, సెంట్రల్ ఢిల్లీ, పార్లమెంట్ స్ట్రీట్, జనపథ్ ప్రాంతాలు భారీ భద్రతా వలయాల మధ్యన చిక్కుకున్నాయి. పరిస్థితులు గంటగంటకూ మారుతున్నాయి. ప్రస్తుతానికి జంతర్ మంతర్ వైపు ఎవరూ వెళ్లే పరిస్థితి లేదు. ఈ దిగ్భంధాన్ని విపక్షాలు ఛేధించ గలుగుతాయా ? ఈ నిరసనలు ఆగాలంటే కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీనామా చేయాలి. మరి ఆయన రాజీనామా చేసే అవకాశం ఉందా ? అన్న సందేహాలే అందరి మనసులను తొలుస్తున్నాయి.

# ఐఫోన్ ధరలు చూసి జనం పారిపోతున్నారా? యాపిల్ బాస్‌కు నిద్ర పట్టట్లేదట..

స్మార్ట్‌ఫోన్ అనగానే మన గుండెల్లో మెరిసే పేరు యాపిల్. జేబులో ఐఫోన్ ఉంటే చాలు.. పక్కవాడికి గుండెల్లో రైళ్లు పరిగెత్తాల్సిందే.. అంతలా బ్రాండ్ ఇమేజ్‌ను మైండ్‌లోకి ఎక్కించేసింది ఈ టెక్ దిగ్గజం. కొత్త మోడల్ మార్కెట్లోకి వస్తోందంటే చాలు.. కిడ్నీలు అమ్మడానికైనా రెడీ అయిపోయే వీరాభిమానులు కోట్లల్లో ఉంటారు. ఏటా కొత్త ఐఫోన్ కోసం క్యూ కట్టే జనాలను చూసి కంపెనీ కూడా ఎగిరిగంతలేసింది. కానీ ఏంటో కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. ఇప్పుడు యాపిల్ టెక్ దిగ్గజానికి కునుకు కరవయ్యేలా పరిస్థితులు మారుతున్నాయి.



**ఫీచర్లు అదుర్స్.. కానీ రేట్లు చూస్తే హార్ట్ ఎటాక్**

తాజాగా మార్కెట్లోకి వచ్చిన 'ఐఫోన్ 18 ప్రో', 'ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్' మోడళ్ల ధరలు చూసి సామాన్యులే కాదు.. టెకీలు సైతం బెంబేలెత్తిపోతున్నారు. ఫీచర్లు అదుర్స్ అనిపించినా.. రేట్లు మాత్రం నేరుగా చుక్కలను తాకుతున్నాయి. లక్షలు పోసి కొనేవాడే కానీ ఇప్పుడు ఆ రేట్లకు తగినంత మ్యాజిక్ లేదా అంటూ జనం లెక్కలు వేయడం మొదలుపెట్టారు. దీంతో నెల తిరగకుండానే ఐఫోన్ విడిభాగాల ఉత్పత్తిని ఏకంగా 15 నుంచి 20 శాతం వరకు తగ్గించేయాలంటూ సరఫరాదారులకు యాపిల్ సైలెంట్‌గా క్లాస్ పీకిందట.. ఒకప్పుడు "ధర ఎంతైతే నాకేంటి.. బ్రాండ్ ముఖ్యం" అన్న జనం.. ఇప్పుడు "అంత సీను లేదమ్మా" అంటూ బడ్జెట్ బాట పడుతున్నారు.

**బ్రాండ్ ముఖ్యామే.. కానీ జేబు గుల్ల కాకూడదు కదా..**

ఒకప్పుడు ఐఫోన్ కొనుగోలు చేయడం అంటే కేవలం ఫోన్ మార్చుకోవడం కాదు.. సమాజంలో ఒక రేంజ్ హోదాను పెంచుకోవడం. కెమెరా నాణ్యత, రాకెట్ లాంటి ప్రాసెసర్ వేగం, సెక్యూరిటీ ఇవన్నీ యాపిల్‌ను పీక్స్‌లో నిలబెట్టాయి. కానీ ఇప్పుడు మార్కెట్ మారింది. జనం ఆలోచన విధానం కూడా మారింది. తమ చేతిలోని ఫోన్ సరిగ్గా పనిచేస్తున్నప్పుడు.. ఏటా కొత్త మోడల్ కోసం వేల రూపాయలు తగలేయడం దేనికని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యామ్నాయ బ్రాండ్లు తక్కువ ధరకే అద్భుతమైన ఫీచర్లు ఇస్తుండటంతో.. యాపిల్ రేట్ల మోతపై కన్నెర్రజేస్తున్నారు.

**ఫోల్డబుల్ ఫోన్.. మరో పెద్ద పరీక్ష**

ఇక ఈ పోటు చాలదన్నట్లుగా.. ఈ నెల 23న మరింత భారీ ధరతో 'ఫోల్డబుల్ ఫోన్'ను మార్కెట్లోకి తీసుకురావాలని యాపిల్ ప్లాన్ చేస్తోంది. ఉన్న ఫ్లాగ్‌షిప్ ఫోన్లకే దిక్కులేదు.. ఇక మడతపెట్టే ఫోన్లొస్తే వాటి ధరలు ఏ గెలాక్సీలో ఉంటాయో ఊహించడానికే భయమేస్తోంది. ఈ కొత్త ప్రయోగాన్ని జనం ఎంతవరకు రిసీవ్ చేసుకుంటారనేది ఇప్పుడు పెద్ద సస్పెన్స్‌గా మారింది. కొత్త టెక్నాలజీపై ఆసక్తి ఉన్న పది మంది ముందుకు వచ్చినా సగటు వినియోగదారుడిని ఆకట్టుకోవాలంటే ఈ ధరల మోతను తగ్గించక తప్పదు.

**అసలు సమస్యేంటంటే..**

యాపిల్ ముందున్న అసలు సవాలు ఏంటంటే.. ఫోన్‌లో ఎన్ని ఫీచర్లు కుమ్మరించామన్నది కాదు.. ఆ ఫీచర్ల కోసం జనం జేబులు ఎంతవరకు గుల్ల చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నదే.. ఉత్పత్తిని గుడ్డిగా పెంచితే అమ్ముడుకాని ఫోన్లు గోడౌన్లలో పేరుకుపోతాయి. అలా అని తగ్గిస్తే డిమాండ్ పెరిగినప్పుడు కొరత వస్తుంది. మొత్తానికి ప్రీమియం మార్కెట్‌లోనూ ధరకు తగిన విలువ ఇవ్వకపోతే.. ఎంతటి టెక్ సామ్రాజ్యమైనా కుదేలవుతుందనే హెచ్చరికను ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మరి ఈ రేట్ల దెబ్బ నుంచి యాపిల్ తన కొత్త వ్యూహాలతో ఎలా బయటపడుతుందో వేచి చూడాలి.

# శాంతి 'నవనీతం'

ప్రపంచం యుద్ధాల అంచున ఊగిసలాడుతున్న వేళ నోబెల్ శాంతి నిర్ణయం వచ్చింది. అంతర్జాతీయ చట్టాలు అగ్రరాజ్యాల అహంకారం ముందు కాగితం పులులుగా మిగిలిపోతున్న సమయంలో నార్వే నోబెల్ కమిటీ సాహసోపేతమైన, అర్థవంతమైన ఎంపిక చేసింది. 2026 నోబెల్ శాంతి పురస్కారాన్ని దక్షిణాఫ్రికాకు చెందిన (భారత మూలాలున్న) న్యాయకోవిదురాలు నవనీతం 'నవీ' పిళ్లైకి ప్రకటించింది. శాంతి అంటే కేవలం తుపాకుల మోత ఆగిపోవడం కాదని, న్యాయం నిలబడటమేనని ఈ ఎంపిక ద్వారా ప్రపంచానికి గుర్తు చేసింది. నవీ పిళ్లై జీవితం ఒక పోరాట గాథ. పందొమ్మిదో శతాబ్దంలో తమిళనాడునుంచి ఒప్పంద కూలీలుగా దక్షిణాఫ్రికాలోని నాటల్ చెరకు తోటలకు వలస వెళ్లిన పేద కుటుంబాల వారసురాలు ఆమె. 1941లో డర్బన్‌లో ఒక బస్సు డ్రైవర్ ఇంట్లో పుట్టారు. వర్ణవివక్ష రాజ్యమేలుతున్న సమాజంలో ఒక నల్లజాతి మహిళ న్యాయవాది కావడమే అప్పట్లో అసాధ్యం. అయినా పట్టుదలతో చదువుకున్నారు. స్థానిక భారతీయ సమాజమే చందాలు వేసి ఆమె చదువుకు అండగా నిలిచింది. చదువు పూర్తయ్యాక ఏ న్యాయ సంస్థా ఆమెకు ఉద్యోగం ఇవ్వలేదు. దాంతో 1967లో నాటల్ ప్రావిన్స్‌లో సొంతంగా న్యాయవాద కార్యాలయం తెరిచిన తొలి నల్లజాతి మహిళగా చరిత్ర సృష్టించారు. దాదాపు మూడు దశాబ్దాలపాటు వర్ణవివక్ష వ్యతిరేక ఉద్యమకారుల తరపున కోర్టుల్లో వాదించారు. పోలీసు చిత్రహింసలను సవాల్ చేశారు. నెల్సన్ మండేలా వంటి నేతలు బందీలుగా ఉన్న రాబెన్ ఐలాండ్ జైలు ఖైదీల హక్కుల కోసం పోరాడారు. ఆమె ధైర్యాన్ని దగ్గరి నుంచి చూసిన మండేలా.. అధ్యక్షుడయ్యాక 1995లో స్వయంగా ఆమెను దక్షిణాఫ్రికా హైకోర్టులో తొలి నల్లజాతి మహిళా న్యాయమూర్తిగా నియమించారు. అదే ఏడాది రువాండా మారణహోమంపై ఏర్పాటైన అంతర్జాతీయ నేర న్యాయస్థానంలో న్యాయమూర్తిగా చేరి తర్వాత దానికి అధ్యక్షురాలయ్యారు. అక్కడే 1998లో ఆమె భాగస్వామిగా ఉన్న ధర్మాసనం ఒక చరిత్రక తీర్పునిచ్చింది. యుద్ధాల్లో మహిళలపై జరిగే అత్యాచారం కూడా మారణహోమ చర్యే అవుతుందని అంతర్జాతీయ న్యాయ చరిత్రలో తొలిసారి తేల్చి చెప్పింది. ఆ తర్వాత ఐసీసీ న్యాయమూర్తిగా, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గా పనిచేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే లైంగిక హింసకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు.

నోబెల్ ఎంపిక ప్రాధాన్యం అర్థం కావాలంటే ప్రస్తుత ప్రపంచ పరిస్థితిని చూడాలి. ఉక్రెయిన్‌లో ఏళ్ల తరబడి రక్తపాతం కొనసాగుతోంది. సూడాన్‌లో అంతర్యుద్ధం రగులుతోంది. పశ్చిమాసియాను ఇరాన్ యుద్ధం అగ్నిగుండంగా మారుస్తోంది. ఇలాంటి సమయంలో అంతర్జాతీయ చట్టాన్ని సజీవంగా, ప్రాసంగికంగా ఉంచేందుకు నవీ పిళ్లై చేస్తున్న కృషిని నోబెల్ కమిటీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. శాంతియుత ప్రపంచాన్ని కోరుకునే వారందరికీ ఆమె కృషి ఆశాదీపమని కొనియాడింది. ఆమె నేతృత్వంలోని ఐరాస స్వతంత్ర విచారణ కమిషన్ గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని గత ఏడాది నిర్ధారించింది. హమాస్ దాడికి ప్రతిస్పందన పేరిట వేలాది సామాన్యులను, పసిపిల్లలను బలిగొన్న అతి తీవ్ర సైనిక చర్యను ప్రశ్నించడానికి గుండె ధైర్యం కావాలి. అంతులేని యుద్ధాల ప్రస్తుత కాలంలో దురాక్రమణను దురాక్రమణ అని పిలిచే ధైర్యమే ఒక అవసరంగా మారింది. ఆ ధైర్యాన్నే నోబెల్ కమిటీ సత్కరించింది. ఈ ఎంపిక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కమిటీపై తెచ్చిన ఒత్తిళ్లకు పూర్తి భిన్నమైన సమాధానం కూడా. ఈ పురస్కారం తనకే దక్కాలని ట్రంప్ అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులా పదే పదే చెప్పుకుంటూ వచ్చారు. ఐరాస వేదికపై నుంచే తన పేరును తానే సిఫార్సు చేసుకున్నారు. కానీ కమిటీ తలొగ్గలేదు. 2025లో ఇరాన్ అణు కేంద్రాలపై బాంబుల వర్షం కురిపించాలని ఆదేశించింది ట్రంపే. 2026లో ఆ దేశంపై పూర్తిస్థాయి వైమానిక యుద్ధానికి తెరలేపిందీ ఆయనే. అలాంటి వ్యక్తి శాంతిదూత బిరుదుకు అత్యంత అనర్హుడన్నది స్పష్టం. గత ఏడాది నోబెల్ గ్రహీత, వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో తన పతకాన్ని ఓవల్ ఆఫీసులో ట్రంప్ చేతికి అందించడం కూడా కమిటీకి నచ్చి ఉండకపోవచ్చు. -ఎవరి ఒత్తిళ్లకూ లొంగని ఒక న్యాయమూర్తిని నోబెల్ కమిటీ ఎంచుకోవడం యాదృచ్ఛికం కాదు.

ఈ పురస్కారంలో భారత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వైచిత్రి ఉంది. ప్రధాని మోదీతో గొప్ప స్నేహముందని ట్రంప్ చెప్తుంటారు. కానీ ప్రతి అడుగులోనూ భారత్‌ను ఇబ్బంది పెడుతున్నారు. భారతీయ ఎగుమతులపై భారీ సుంకాలు విధించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ తన మధ్యవర్తిత్వం వల్లే జరిగిందని పదే పదే చెప్పుకున్నారు. భారత్ ఆ వాదనను స్పష్టంగా తోసిపుచ్చినా ఆయన అదే పాట పాడుతూ వచ్చారు. అలాంటి నేత కలలుగన్న పురస్కారం చివరకు భారత మూలాలున్న ఒక మహిళ చేతికి చేరడం సన్నివేశ వైచిత్రికి పరాకాష్ఠ. మరో చారిత్రక సారూప్యతనూ గుర్తు చేసుకోవాలి. దాదాపు నూట ముప్పై ఏళ్ల క్రితం యువ న్యాయవాది మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ ఇదే నాటల్ గడ్డపై జాతి వివక్షకు వ్యతిరేకంగా సత్యాగ్రహ ఆయుధాన్ని తొలిసారి ప్రయోగించారు. అదే డర్బన్ మట్టిలో పుట్టిన నవీ పిళ్లై న్యాయాన్నే ఆయుధంగా చేసుకుని పోరాడారు. ఐదుసార్లు నామినేట్ అయినా గాంధీజీ నోబెల్ శాంతి బహుమతిని అందుకోలేకపోయారు. ఆ లోటు ఆయన స్ఫూర్తికి వారసురాలైన ఒక భారత సంతతి మహిళ ద్వారా కొంతైనా పూడినట్లయింది. అయితే మనం గర్వపడాల్సింది కేవలం ఆమె మూలాల గురించి కాదు, ఆమె నిలబెట్టిన విలువల గురించి. బలవంతుడిదే రాజ్యం అనే సిద్ధాంతం మళ్లీ తలెత్తుతున్న ఈ రోజుల్లో చట్టమే అందరికంటే బలమైనదని ఆమె జీవితం చాటుతోంది. పెద్ద దేశాలు తమకు అనుకూలమైనప్పుడు అంతర్జాతీయ చట్టాన్ని పొగడటం, ప్రతికూలమైనప్పుడు పక్కన పడేయడం పరిపాటిగా మారింది. అలాంటి కాలంలో ఈ పురస్కారం ప్రపంచ నాయకులకు ఒక సూటి సందేశం. శాంతి అంటే బాంబులతో ప్రత్యర్థిని లొంగదీసుకోవడం కాదు. బాధితులకు న్యాయం జరిగేలా చూడటం, దోషులను జవాబుదారీ చేయడమే అసలైన శాంతి. ప్రపంచ వేదికపై 'విశ్వగురువు'గా ఎదగాలని ఆశిస్తున్న భారత్ కూడా అంతర్జాతీయ చట్టాల పరిరక్షణలో మరింత స్పష్టమైన, నైతికమైన గళం వినిపించాలి. డిసెంబర్ 10న ఓస్లోలో జరిగే వేడుకలో ఆ పతకం ఆమె చేతికి చేరనుంది. ఈసారి అది సరైన చేతుల్లోకే వెళ్తోంది. మరెవరి చేతుల్లోకీ బదిలీ కాదని కూడా గట్టిగా నమ్మవచ్చు.

# ప్రజాస్వామ్యానికి అగ్ని పరీక్ష!?



దేశ రాజధాని ఢిల్లీ ముట్టడిలో ఉన్న నగరాన్ని తలపిస్తోంది. సరిహద్దుల్లో మేకుల పట్టీలు పరిచారు. గగనతలంలో డ్రోన్ల నిఘా సాగించారు. 30 వేలకు పైగా పోలీసు, పారామిలిటరీ బలగాలను మోహరించారు. రెండు వందల యాభై రైళ్లను రద్దుచేశారు. నలభై ఐదు మెట్రో స్టేషన్లు మూసేశారు. కోర్టులు వర్చువల్‌గా నడుస్తున్నాయి. ఇంత భారీ బందోబస్తు ఏ ఉగ్రవాద ముప్పు కోసమో, విదేశీ దాడి కోసమో కాదు. కేవలం జంతర్ మంతర్ వద్ద జరగాల్సిన ఒక యువజన నిరసనను ఆపడం కోసం. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను నిలిపివేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకు పిలుపునిచ్చింది. నిరసన మొదలవకముందే ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను విమానాశ్రయంలోనే నిర్బంధించారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీ సహా వందలాది మందిని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉద్యమం పుట్టుకే ఒక వ్యంగ్యం. నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోలుస్తూ ఈ ఏడాది మేలో వచ్చిన ఒక న్యాయస్థాన వ్యాఖ్య దీనికి నాంది. దానికి నిరసనగా సోషల్ మీడియాలో సరదాగా మొదలైన ఈ వేదిక చూస్తుండగానే కోట్లాది యువతను ఆకర్షించింది. జులైలో నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వివాదంపై ఈ ఉద్యమం సాగించిన పోరాటం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. ఆ విజయంతో ఉత్సాహం పొందిన సీజేపీ ఇప్పుడు ఏకంగా రాజ్యాంగ సంస్థ అధిపతినే లక్ష్యంగా చేసుకుంది. సెప్టెంబర్ చివరి వారంలో ఒక జాతీయ పత్రిక ఒక కథనం ప్రచురించింది. ఓటరు జాబితా సవరణ విషయంలో మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పది నెలల్లో కనీసం పద్నాలుగు సార్లు సీఈసీ వద్ద అభ్యంతరాలు లేవనెత్తారని ఆ కథనం పేర్కొంది. ఆ కథనమే ఈ ఆగ్రహానికి ఆజ్యం పోసింది. 48 గంటల అల్టిమేటం ముగిశాక గాంధీ జయంతి రోజున ముంబయి శివాజీ పార్కులో సీజేపీ నిరసన మొదలైంది. తర్వాత ఢిల్లీలో వందలమందిని నిర్బంధించారు. ఈనెల 8న బెంగళూరు ఫ్రీడమ్ పార్కులో నటుడు ప్రకాశ్ రాజ్ నేతృత్వంలో భారీ సభ జరిగింది. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో వేలాది కార్యకర్తలను ఢిల్లీకి రాకుండానే అడ్డుకున్నారని సీజేపీ ఆరోపిస్తోంది. "ఇక ఎమర్జెన్సీ ప్రకటిస్తే సరిపోతుంది కదా" అంటూ దీప్కే చేసిన వ్యాఖ్య ఉద్యమకారుల ఆవేదనకు అద్దం పడుతోంది.

ఈ పరిణామాలు ఇప్పుడు ఒక యువజన ఉద్యమ పరిధిని దాటిపోయాయి. జాతీయ రాజకీయాలను కుదిపేస్తున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈనెల 6 నుంచి వరుసగా మూడు రోజులు ఢిల్లీ వీధుల్లో ఆందోళనలు చేసింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను రెండు రోజుల్లో రెండుసార్లు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సర్ ప్రక్రియలో కోట్లాది ఓట్లను తొలగించారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. 'ఓట్ చోరీ' జరిగిందని, జ్ఞానేశ్ కుమార్ చట్టబద్ధమైన సీఈసీయే కాదని రాహుల్ గట్టిగా చెబుతున్నారు. రాష్ట్రపతిని కలిసి విపక్షాలు తమ వాదనను వినిపించాయి. పార్లమెంటులో సీఈసీ తొలగింపు తీర్మానానికి సన్నాహాలు చేస్తున్నాయి. సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. మరోవైపు కేరళ మాజీ ప్రధాన కార్యదర్శి జిజి థామ్సన్ చేసిన ఆరోపణ సీఈసీని మరింత ఇరుకున పెట్టింది. తాను ప్రభుత్వ సర్వీసులో ఉండగానే బీజేపీ టికెట్‌పై పోటీ చేయాలని జ్ఞానేశ్ కుమార్ సూచించారన్నది ఆ ఆరోపణ. అయితే ఈ వివాదంలో అసలైన ఆసక్తికర కోణం ఎన్డీయే శిబిరం నుంచే వస్తోంది. కేంద్ర మంత్రి, ఎల్జేపీ (రాంవిలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ స్పందించారు. ప్రజల సందేహాలను తీర్చి వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత సీఈసీదేనని స్పష్టం చేశారు. టీడీపీ లోక్‌సభాపక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు సైతం మాట్లాడారు. ఏపీలో సర్ పారదర్శకంగానే జరిగిందంటూనే, ఎన్నికల సంఘం వివరణ ఇస్తే ప్రజల విశ్వాసం బలపడుతుందని సూచించారు. రాష్ట్రీయ లోక్ మోర్చా కూడా ఇదే తరహా ఆందోళన వ్యక్తం చేసింది. అధికార కూటమి భాగస్వాములే వివరణ కోరడం చిన్న విషయం కాదు. బీజేపీ మాత్రం ఎన్నికల సంఘానికి గట్టిగా అండగా నిలుస్తోంది. వరుస ఓటముల నిస్పృహతోనే విపక్షాలు ఈ దుష్ప్రచారానికి దిగాయని ఆరోపిస్తోంది. ఎన్నికల సంఘం సైతం తన వైఖరిని వెల్లడించింది. ఏ సంస్థలోనైనా అధికారుల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమని, తమ చర్యలన్నీ చట్టబద్ధమేనని వాదిస్తోంది. సామాజికవేత్తలు మాత్రం మరో ప్రశ్న సంధిస్తున్నారు. నిరసనలకు కేటాయించిన జంతర్ మంతర్‌లోనే శాంతియుత అసమ్మతికి చోటు లేకపోతే ప్రజాస్వామ్యంలో నిరసనకు ఇంకెక్కడ స్థానం ఉంటుందని యోగేంద్ర యాదవ్ వంటివారు నిలదీస్తున్నారు.

ఈ పరిణామాలు ఏ దిశగా సాగుతున్నాయో అంచనా వేయాలంటే రెండు వైపులా లోపాలను నిష్పాక్షికంగా చూడాలి. ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత వ్యూహం స్వల్పకాలంలో నిరసనను అడ్డుకోగలదేమో. కానీ దీర్ఘకాలంలో అది ఉద్యమానికే కొత్త ఊపిరి పోస్తుంది. రైళ్లు రద్దు చేసి, మెట్రోలు మూసి, విద్యార్థులను రైళ్లలోనుంచే దించి నిర్బంధించడం వంటి చర్యలు మరో ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. ఒక సాధారణ నిరసనకు ప్రభుత్వం ఇంతగా ఎందుకు భయపడుతోందన్నదే ఆ ప్రశ్న. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌వంటి పొరుగు దేశాల్లో యువత ఆగ్రహం ప్రభుత్వాలనే కుదిపేసిన ఉదంతాలు కళ్ల ముందే ఉన్నాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు వాటికంటే ఎంతో బలమైనవి. అయినా యువత గొంతును లాఠీలతో నొక్కిపెట్టాలనుకోవడం వివేకం అనిపించుకోదు. అదే సమయంలో సీజేపీ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక రాజ్యాంగ సంస్థ అధిపతిని 'అతిపెద్ద దేశద్రోహి' అంటూ దూషించడం ఉద్యమ నైతికతను దెబ్బతీస్తుంది. ఆరోపణలు ఎంత తీవ్రమైనవైనా వాటిని నిరూపించాల్సిన వేదికలు న్యాయస్థానాలు, పార్లమెంటే. సీఈసీని తొలగించాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించినంత కఠినమైన ప్రక్రియ ఉంటుంది. దానికి పార్లమెంటు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. విపక్షాల బలాన్ని చూస్తే తొలగింపు తీర్మానం నెగ్గడం దాదాపు అసాధ్యం. కాబట్టి ఈ పోరాటం చివరకు నైతిక ఒత్తిడి స్థాయిలోనే తేలే అవకాశం ఎక్కువ. ఆ ఒత్తిడికి ఎన్డీయే మిత్రపక్షాల గొంతు తోడైతే పరిస్థితి మారవచ్చు. బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల సెంటిమెంట్‌ను పట్టించుకోవాల్సిన భాగస్వాముల ఒత్తిడి పెరిగితే కేంద్రం దిగిరాక తప్పదు.

ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ఉన్న మార్గం ఒక్కటే. ఎన్నికల సంఘం మౌనం వీడాలి. సర్ ప్రక్రియలో తొలగించిన, చేర్చిన ఓట్ల వివరాలను పారదర్శకంగా బయటపెట్టాలి. కమిషనర్ల మధ్య తలెత్తిన విభేదాలపై స్వతంత్ర సమీక్షకు అంగీకరించాలి. జులైలో విద్యార్థి ఉద్యమంతో చర్చలు జరిపినట్టే.. ఇప్పుడూ ప్రభుత్వం సంప్రదింపుల మార్గం తెరవాలి. ఎన్నికల సంఘం విశ్వసనీయతే భారత ప్రజాస్వామ్యానికి పునాది. ఆ పునాదిపై అనుమానపు నీడలు పడితే ఎవరు గెలిచినా ఓడేది ప్రజాస్వామ్యమే! బొద్దింకలని ఈసడించుకున్న యువతే ఇప్పుడు వ్యవస్థల జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తోంది. ఆ ప్రశ్నకు బలప్రయోగం సమాధానం కాదు, పారదర్శకతే సరైన జవాబు! ■

## పనికొచ్చే పలుకు



# 'ఫ్లెక్స్' వద్దు.. ఫ్యూచర్ ముద్దు!

ఇన్‌స్టాగ్రామ్ ఓపెన్ చేస్తే చాలు, ఒకరు గోవా ట్రిప్ రీల్ పెడతారు. మరొకరు కొత్త ఐఫోన్ అన్‌బాక్సింగ్ వీడియో పోస్ట్ చేస్తారు. ఇంకొకరు ఖరీదైన కేఫ్‌లో బ్రంచ్ ఫొటోలు షేర్ చేస్తారు. ఇవన్నీ చూస్తుంటే మనకు తెలియకుండానే లోపల ఒత్తిడి మొదలవుతుంది. 'అందరూ లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు, నేను మాత్రమే వెనకబడిపోయాను' అనిపిస్తుంది. దీన్నే ఈతరం భాషలో 'ఫోమో' (ఫియర్ ఆఫ్ మిస్సింగ్ ఔట్) అంటారు. ఆ భయంతోనే చాలామంది 'బై నౌ పే లేటర్' ఆప్షన్ నొక్కేస్తారు. క్రెడిట్ కార్డు స్వైప్ చేసేస్తారు. జీతం అకౌంట్‌లో పడకముందే ఈఎంఐలు కాచుకు కూర్చుంటాయి. నెల మధ్యలోనే బ్యాలెన్స్ సున్నాకు చేరుతుంది. మళ్లీ జీతం కోసం ఎదురుచూపులు. ఇదొక అంతులేని లూప్!

ఈ లూప్‌నుంచి బయటపడాలని నిర్ణయించుకున్న రోజు మీ జీవితంలో నిజమైన మలుపు. కానీ ఒక చిన్న ట్విస్టుంది. ఆ మార్పు ఎవరి కంటికీ కనిపించదు. మీరు పాత అప్పులు తీర్చడం మొదలెడతారు. వీకెండ్ పార్టీలకు 'నో' అంటారు. ప్రతి నెలా కొంత డబ్బు పొదుపుకు, పెట్టుబడికి మళ్లిస్తారు. అప్పుడు మీ ఫ్రెండ్స్ 'వీడు పిసినారైపోయాడురా' అని గ్రూప్ చాట్‌లో జోకులేస్తారు. బంధువులేమో 'పాపం, ఇంకా సెటిల్ కాలేదు' అని జాలి పడతారు. పాత బైక్‌నే నడుపుతున్నావేంటని, అదే ఫోన్ ఇంకా వాడుతున్నావేంటని ప్రశ్నిస్తారు.

వాళ్లను అలాగే అనుకోనివ్వండి. ఎందుకంటే నిజమైన సంపద ఎప్పుడూ గోల చేయదు. నిశ్శబ్దంగా, చడీచప్పుడు లేకుండా పెరుగుతుంది. ఒక విత్తనం మట్టిలో వేర్లు పాతుకునే దశలో పైకి ఏమీ కనిపించదు. వెదురు మొక్క కూడా మొదటి కొన్నేళ్లు భూమి లోపలే బలపడుతుంది. తర్వాతే ఒక్కసారిగా ఆకాశంవైపు దూసుకెళ్తుంది. మీ పొదుపు కూడా అంతే. చక్రవడ్డీ (కాంపౌండింగ్) అనే మ్యాజిక్ ఓపిక పట్టినవాళ్లకే ఫలితం చూపిస్తుంది. ఇరవైల్లో నెలనెలా చిన్న మొత్తాలతో మొదలుపెట్టిన పొదుపు ముప్పైల చివరికి వచ్చేసరికి మీకు ఎవరి మీదా ఆధారపడాల్సిన అవసరం లేని స్వేచ్ఛనిస్తుంది. అదే అసలైన 'ఫ్లెక్స్'.

ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఖర్చు చేయడం వేరు, సంపన్నుడిగా ఉండటం వేరు. ఖరీదైన కారు ఉన్నవాడు ధనవంతుడని అనుకుంటాం. కానీ ఆ కారు ఈఎంఐ మీద ఉంటే అది అతని సంపద కాదు, బ్యాంకుది. కనిపించే వైభవం చాలాసార్లు అప్పుల పునాదిపైనే నిలబడి ఉంటుంది. కనిపించని సంపదే అసలైన భద్రత. ఉద్యోగం పోయినా, అనారోగ్యం వచ్చినా, ఆకస్మిక అవసరం ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి దానికే ఉంటుంది.

మరి లైఫ్‌స్టయిల్‌ను ఎలా మార్చుకోవాలి? ముందుగా 'అవసరం', 'కోరిక' మధ్య తేడా గుర్తించండి. ఏదైనా కొనాలనిపించినప్పుడు ఒక రోజు ఆగండి. ఇరవై నాలుగు గంటల తర్వాత కూడా అది అవసరం అనిపిస్తేనే కొనండి. చాలా కోరికలు ఆ ఒక్క రోజులోనే ఆవిరైపోతాయి. రెండోది, జీతం రాగానే ముందు మీకు మీరే చెల్లించుకోండి. అంటే పొదుపు మొత్తాన్ని పక్కన పెట్టిన తర్వాతే మిగిలిన డబ్బుతో ఖర్చులు చేయండి. మూడోది, ఇతరుల హైలైట్ రీల్స్‌తో మీ బిహైండ్-ద-సీన్స్ జీవితాన్ని పోల్చుకోవడం మానేయండి. సోషల్ మీడియాలో కనిపించేది జీవితంలోని ఒక్క ఫ్రేమ్ మాత్రమే, పూర్తి సినిమా కాదు.

ఇది పిసినారితనం కాదు, ఆర్థిక క్రమశిక్షణ. ఎంజాయ్‌మెంట్‌ను శాశ్వతంగా వదులుకోమని కాదు. ఈరోజు కొంచెం ఓపిక పడితే రేపు ఎలాంటి టెన్షన్ లేకుండా ఎంజాయ్ చేయవచ్చు. ఈరోజు మిమ్మల్ని చూసి నవ్వినవాళ్లే రేపు మీ దగ్గరికి సలహా కోసం వస్తారు. అప్పటివరకు నిశ్శబ్దంగా మీ పని మీరు చేసుకుంటూ వెళ్లండి. ఎందుకంటే గెలుపు ఎప్పుడూ ప్రకటనతో రాదు, ఫలితంతోనే మాట్లాడుతుంది!!



చిన్న పిల్లలకు పెద్దగా ఎంపికలుండవు. ఎక్కడ ఉండాలి? ఏం తినాలి? ఎక్కడికి వెళ్లాలి? మాట వినకపోతే ఏం చేయాలి? అనేవన్నీ తల్లిదండ్రులుగా మీరే నిర్ణయిస్తారు. అయితే పిల్లలపై పూర్తి నియంత్రణ సాధించడమే పెంపకం కాదు. వారు పెద్దయి, స్వతంత్రంగా ఎదిగిన తర్వాత కూడా మిమ్మల్ని గౌరవిస్తూ, మీ సలహాలను వినేలా తీర్చిదిద్దడమే తల్లిదండ్రులు సాధించే అసలైన విజయం. పిల్లల చేయి పట్టుకుని నడిపించే రోజులు కొన్నే, మనసు పట్టుకుని నిలిచే బంధం జీవితాంతం. భయంతో పొందిన విధేయత వయసుతో పాటు కరిగిపోతుంది, ప్రేమతో పొందిన గౌరవం కాలంతో పాటు బలపడుతుంది. అదుపు చేసినవారిని పిల్లలు దాటి వెళ్తారు, నమ్మకం నేర్పినవారిని పిల్లలు ఎప్పటికీ వెతుక్కుంటూ వస్తారు.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# బర్గర్ కింగ్.. బంపర్ ఆఫర్!




"తిన్నంత తిను!" అంటూ జపాన్‌లోని బర్గర్ కింగ్ ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. అయితే ఇక్కడే ఓ చిన్న మెలిక ఉంది. ముందుగా 'బ్లాక్ బర్గర్ మీల్' ఆర్డర్ చేసి, దాన్ని పూర్తిగా లాగించేయాలి. తర్వాత రసీదు, ర్యాపర్ కౌంటర్‌లో చూపిస్తేనే అన్‌లిమిటెడ్ బర్గర్లు, ఫ్రైస్ వడ్డిస్తారు. అదీ కేవలం 30 నిమిషాల్లోనే. అంటే తినడం కూడా టైమ్ లిమిట్‌తో కూడిన పరీక్షే. 2001లో మూతపడి, 2007లో తిరిగి తెరిచిన బర్గర్ కింగ్ ఐదో వార్షికోత్సవ సంబరమిది. ఆఫర్ మంచిదే, కానీ కడుపుకు కూడా కొంచెం ఖాళీ ఉండాలి సుమీ!

# ఆరోగ్యమే మహాభాగ్యం..

## చిన్న జాగ్రత్తలు.. పెద్ద ఆరోగ్యాన్ని కాపాడతాయి




## వర్షాకాలంలో జలుబు, దగ్గు.. ఈ జాగ్రత్తలు పాటించండి



వర్షాకాలంలో మారే వాతావరణం కారణంగా జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు త్వరగా వస్తాయి. ఈ సమయంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. తేలికపాటి జాగ్రత్తలతో ఈ సమస్యలను నివారించవచ్చు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

- చల్లని నీటితో స్నానం చేయకండి.
- వేడినీరు తాగండి, గోరువెచ్చని నీటితో గార్గిల్ చేయండి.
- పండ్లు, కూరగాయలు బాగా కడిగి తినండి.
- చెప్పులు తడవకుండా జాగ్రత్త పడండి.



## రోజుకు 30 నిమిషాల వ్యాయామం.. ఆరోగ్యానికి బంగారు బాట



నిత్యం వ్యాయామం చేయడం వల్ల శరీరం, మనసు రెండూ ఆరోగ్యంగా ఉంటాయి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక, జాగింగ్, యోగా లేదా ఇతర వ్యాయామాలు చేయడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలు:

- ✔ గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది
- ✔ బరువు నియంత్రణలో ఉంటుంది
- ✔ మానసిక ఒత్తిడి తగ్గుతుంది
- ✔ ఎముకలు, కండరాలు బలపడతాయి



## మధుమేహం నియంత్రణకు ఆహారమే ప్రధాన ఆయుధం




మధుమేహం అనేది ప్రపంచం చాలా మందిని వేధిస్తున్న సమస్య. సరైన ఆహారం, నిత్య వ్యాయామం, జీవనశైలిలో మార్పులు ద్వారా దీనిని నియంత్రించవచ్చు. ఆహారంలో పోషకాలు ఉండటం చాలా ముఖ్యం.

### ఎంచుకోవాల్సిన ఆహారాలు:

- కూరగాయలు, ఆకుకూరలు
- పూర్తి ధాన్యాలు (బ్రౌన్ రైస్, ఓట్స్)
- బాదం, అక్రోట్స్ వంటి డ్రై ఫ్రూట్స్
- రోజుకు తగినంత నీరు తాగండి



చక్కెర, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి.

## రోగనిరోధక శక్తిని పెంచే 5 సూపర్ ఫుడ్స్



మన శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడేది రోగనిరోధక శక్తి. దీన్ని పెంచుకోవడానికి సరైన ఆహారం చాలా ముఖ్యం. కొన్ని సహజమైన ఆహార పదార్థాలు మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.

### రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలు:

1. **నారింజ, నిమ్మకాయలు** – విటమిన్ C పుష్కలంగా
2. **వెల్లుల్లి** – వైరస్‌లపై పోరాటానికి సహాయపడుతుంది
3. **అల్లం** – శరీరాన్ని వేడిగా ఉంచి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది
4. **పాలకూర** – విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా
5. **పెరుగు** – గట్ హెల్త్ మెరుగుపడి ఇమ్యూనిటీ పెరుగుతుంది

**ఆరోగ్యంగా ఉండండి... సంతోషంగా ఉండండి...**

# ఆ ఓటమిని ఇంకా మర్చిపోలేదు.. 2023 వరల్డ్ కప్ ఫైనల్‌పై రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు



భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత నరకం చూపించిన క్షణాల్లో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమి ఒకటి.. సొంతగడ్డపై వరుసగా 10 మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలై కోట్లాది మంది భారతీయుల కలలను భంగ్నం చేసుకుంది. ఆ ఘోర ఓటమిపై ఇండియన్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా తన మనసులోని ఆవేదనను, ఆ ఓటమి అందించిన గుణపాఠాన్ని షేర్ చేసుకున్నాడు. తన టీవీ షో ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ లో మాట్లాడిన హిట్ మ్యాన్.. ఆనాటి చేదు జ్ఞాపకాలు, ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2024 విజయం వెనుక ఉన్న అసలు సీక్రెట్‌ను బయటపెట్టాడు. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ ఓటమి తన సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌లోనే అత్యంత కష్టమైన దశ అని పేర్కొన్నాడు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 19 ఏళ్ల కాలంలో ఇలాంటి సమయాన్ని నేను ఎప్పుడూ చూడలేదు.. 2012 శ్రీలంక పర్యటనలో నేను ఘోరంగా విఫలమైనప్పుడు తీవ్రంగా ఫ్రస్ట్రేట్ అయ్యాను.. కానీ అది నా వ్యక్తిగత లక్ష్యం, కానీ నవంబర్ 19న జరిగింది నా ఒక్కడి లక్ష్యం కాదు, ఒక దేశం మొత్తం ప్రపంచకప్ కల నెరవేరాలని ఎదురుచూసిందని అతడు భావోద్వేగానికి గురయ్యాడు. టోర్నీ అంతటా తాము ఆడిన తీరు చూస్తే ఎక్కడా ఓడిపోతామని అనుకోలేదని, కానీ క్రీడలు నేర్పే గొప్ప పాఠం ఇదేనని రోహిత్ వ్యాఖ్యానించాడు.

**నవంబర్ 19 ఓటమే 2024 టీ20 ప్రపంచకప్‌కు పునాది:**

ఆనాటి పరాజయం జట్టును కుంగదీసినప్పటికీ, ఆటగాళ్లలో సరికొత్త కసిని, ఆకలిని పెంచిందని రోహిత్ శర్మ వెల్లడించారు. ఒకవేళ నవంబర్ 19వ తేదీన మేము ఆ ఓటమిని చవిచూడకపోతే.. 2024 టీ20 ప్రపంచకప్ గెలవాలనే కసి, ఆకలి మాలో ఉండేవి కావు.. విజయం కంటే వైఫల్యాలే మనిషికి ఎక్కువ పాఠాలు నేర్పుతాయని తెలిపాడు. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగిన 2024 టీ20 ప్రపంచకప్‌కు వెళ్లిన సమయంలో ఆటగాళ్లందరిలోనూ ఒక విభిన్నమైన ఎనర్జీ, ఎలాగైనా కప్ సాధించాలనే తపన కనిపించిందని గుర్తు చేసుకున్నారు.

**ప్రతి నవంబర్ 19కి.. ఒక జూన్ 29 ఉంటుంది:**

11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, జూన్ 29వ తేదీన బార్బడోస్ వేదికగా సౌతాఫ్రికాను ఓడించి భారత్ టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ ప్రయాణాన్ని రోహిత్ శర్మ ఒక అద్భుతమైన కోట్‌తో ముగించారు. ప్రతి నవంబర్ 19కి పరిహారంగా కచ్చితంగా ఒక జూన్ 29 వస్తుందని (ఖీశీతీ వజవతీఎ చీశీజవఎవతీ 19, ్ష్ట్రవతీవ అం ఖ జీబఅవ 29) వెల్లడించాడు. నవంబర్ 19 నాటి గాయం తీవ్రమైనదే అయినప్పటికీ.. మళ్లీ భారత్‌ను ప్రపంచ క్రికెట్ శిఖరాగ్రాన నిలబెట్టేందుకు ఆ ఓటమి ఒక బలమైన ఇంధనంగా పని చేసిందని రోహిత్ శర్మ తేల్చి చెప్పాడు.

# 'మళ్లీ భారత్‌కు ఆడకపోయినా నాకేం నష్టం లేదు'.. షమీ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియాలో చోటుపై షమీ కీలక వ్యాఖ్యలు

భువనేశ్వర్ ఎంపికపై తనకు అభ్యంతరం లేదని వెల్లడి

ప్రస్తుతం రంజీ ట్రోఫీపైనే దృష్టి పెట్టానని వెల్లడి

బెంగాల్ తరఫున ఫిట్‌నెస్ నిరూపించుకున్నానని వ్యాఖ్య

అయినా రెండుమూడేళ్లుగా జాతీయ జట్టులో అవకాశం రావడం లేదని వ్యాఖ్య



టీమిండియాలో చోటు దక్కకపోవడంపై సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశం రాకపోతే అది తనకు నష్టం కాదని స్పష్టం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టినట్లు తెలిపాడు.న్యూజిలాండ్ పర్యటనకు భారత టీ20 జట్టును ప్రకటించిన సెలెక్టర్లు.. నాలుగేళ్ల తర్వాత భువనేశ్వర్ కుమార్‌కు అవకాశం ఇచ్చారు. అయితే షమీకి మాత్రం చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో కీలక పాత్ర పోషించిన షమీ.. చివరిసారిగా 2025 మార్చిలో భారత్ తరఫున ఆడాడు. గాయాల నుంచి కోలుకుని దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా జాతీయ జట్టులోకి ఎంపిక కావడం లేదు.భువనేశ్వర్‌కు అవకాశం రావడంపై స్పందించిన షమీ.. అతడికి మంచి అవకాశం దక్కిందని చెప్పాడు. అయితే అతడి ఎంపికతో తనకు సంబంధం లేదన్నాడు. ఎక్కడ ఆడే అవకాశం వచ్చినా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తానని తెలిపాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ మ్యాచ్‌పైనే తన దృష్టి ఉందని చెప్పాడు. గత రెండుమూడేళ్లుగా బాగా ఆడుతున్నా.. బెంగాల్ తరఫున తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నా.. భారత జట్టులో చోటు దక్కడం లేదని పేర్కొన్నాడు.మరోవైపు, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ షమీకి మద్దతుగా నిలిచాడు. అతడిని టెస్టు, వన్డే జట్లలోకి తీసుకోవాలని సూచించాడు. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ షమీ లాంటి నాణ్యమైన బౌలర్‌ను పక్కనపెట్టడం సరికాదన్నాడు. బుమ్రా, షమీ, సిరాజ్ తన తొలి ఎంపికలని చెప్పాడు. టెస్టు జట్టులో షమీ పునరాగమనాన్ని చాలాకాలంగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. మరోసారి అతడికి అవకాశం దక్కకపోతే భారత జట్టులోకి తిరిగొచ్చే మార్గం మూసుకుపోవచ్చని అభిప్రాయపడ్డాడు.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు పండగ.. భారత్‌లో జరగనున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ టికెట్లు వచ్చేశాయ్!




క్రికెట్ అభిమానులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'బిగ్ బాష్ లీగ్' (బీబీఎల్) తొలిసారిగా భారత్‌లో అడుగుపెడుతోంది. బీబీఎల్ 16వ సీజన్ ఆరంభ మ్యాచ్‌కు చెన్నైలోని ప్రఖ్యాత ఎంఏ చిదంబరం స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య జరగనున్న ఈ చారిత్రక మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు ఇవాళ్టి నుంచి ప్రారంభమయ్యాయి.భారత్‌లోని అభిమానుల కోసం 'డిస్ట్రిక్ట్ బై జొమాటో' వెబ్‌సైట్‌లో తొలి విడత టికెట్లను అందుబాటులో ఉంచారు. రానున్న రోజుల్లో మరిన్ని టికెట్లను విడుదల చేయనున్నారు. ఆస్ట్రేలియా నుంచి వచ్చే అభిమానుల కోసం 'క్రికెట్ ఆస్ట్రేలియా ట్రావెల్ ఆఫీస్' (సీఏటీఓ) ప్రత్యేకంగా అంతర్జాతీయ ట్రావెల్ ప్యాకేజీలను కూడా ప్రకటించింది. ఇందులో మ్యాచ్ టికెట్లు, బీబీఎల్ మర్చండైజ్‌తో పాటు 4 లేదా 12 రోజుల పర్యటన వివరాలు ఉన్నాయి.గత మే నెలలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన ఐపీఎల్ 2026 మ్యాచ్ కోసం ఐదుగురు సభ్యుల క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రతినిధి బృందం చెన్నైకి వచ్చింది. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌తో కలిసి వారు మ్యాచ్‌ను వీక్షించారు. ఆ పర్యటన సందర్భంగా బీబీఎల్ ఆరంభ మ్యాచ్‌ను చెన్నైలో నిర్వహించాలని సీఏ ప్రతిపాదించగా, బీసీసీఐ అంగీకరించింది. కాగా, పెర్త్ స్కార్చర్స్ జట్టు బీబీఎల్ లో అత్యధికంగా ఆరుసార్లు టైటిల్ గెలిచి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది.ఈ చారిత్రక మ్యాచ్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్స్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డాబ్సన్ మాట్లాడుతూ.. "కిక్కిరిసిన స్టేడియం మధ్య జరిగే మ్యాచే బీబీఎల్ కు అసలైన అందం. ఆ అనుభూతిని చెన్నై అభిమానులకు అందించబోతున్నాం. బ్యాటర్ల విధ్వంసం, మైదానంలో నాటకీయత, ప్రపంచ స్థాయి వినోదంతో అభిమానులకు ఇదొక ప్రత్యేకమైన అనుభవాన్ని ఇస్తుంది" అని అన్నారు.భారత్‌లో ఈ మ్యాచ్‌కు అద్భుతమైన డిమాండ్ ఉందని, డిసెంబర్ 12న స్టేడియం పూర్తిగా నిండిపోతుందని అంచనా వేస్తున్నట్లు డాబ్సన్ తెలిపారు. ఆస్ట్రేలియా అభిమానులు కూడా ఈ చారిత్రక క్షణంలో భాగం కావాలని, ఇదొక జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశమని ఆయన పిలుపునిచ్చారు. ఈ మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సెవెన్ నెట్‌వర్క్, ఫాక్స్ క్రికెట్ ప్రసారం చేయనుండగా, భారత్‌లోని కోట్లాది మంది అభిమానుల కోసం జియోస్టార్ ప్రత్యక్ష ప్రసారం అందించనుంది.

# గ్లామర్ ప్రపంచంలో రాణిస్తున్న టాప్ -10 తెలుగమ్మాయిలు







గ్లామర్ రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని వరుస చిత్రాలతో దూసుకుపోతున్న టాప్ తెలుగమ్మాయిలు తమ అద్భుతమైన ప్రతిభతో మైమరిపిస్తున్నారు. -బేబీ- చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని ఒక్కసారిగా కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన వైష్ణవి చైతన్య.. తన సహజమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల ఆనంద్ దేవరకొండ సరసన నటించిన -ఎపిక్- చిత్రంతో మరోసారి నటిగా మంచి మార్కులే వేయించుకుంది. అలాగే -జాతిరత్నాలు- చిత్రంతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన ఫరియా అబ్దుల్లా తన హైట్.. ఎనర్జిటిక్ డ్యాన్సులు.. కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగా.. తాజాగా -గాయపడ్డ సింహం- వంటి చిత్రాలతో విభిన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు.గ్లామర్ రోల్స్ తో పాటు యాక్షన్ ప్యాక్డ్ పాత్రలతోనూ ఆకట్టుకుంటున్న డింపుల్ హయతి, -ఖిలాడి-, -సామాన్యుడు-వంటి చిత్రాలలో తన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇటీవల కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన -భర్త మహాశయులకు విజ్ఞప్తి- చిత్రంతో తన నటనలో కొత్త కోణాన్ని పరిచయం చేశారు. ఇక -పెళ్లిచూపులు- వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌తో ఓ ట్రెండ్ సెట్ చేసిన రీతు వర్మ.. అప్పట్నుంచీ గ్రేస్‌ఫుల్ పెర్ఫార్మెన్సెస్ ఇస్తూ వస్తున్నారు. టూ టౌన్, నిన్ను కోరి వంటి విజయాల తర్వాత ప్రస్తుతం -భారతవర్ష-వంటి భారీ ప్రాజెక్ట్‌లలో నటించారు.తనదైన నటన- సహజమైన అందంతో తెలుగు తెరపై ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈషా రెబ్బ.. ఓం శాంతి శాంతి శాంతిహి అనే చిత్రంలో నటించడమే గాక 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ లోను నటించారు. తదుపరి వస్తా నీ వెనుక (రమేష్ వర్మ దర్శకత్వం) చిత్రంలో నటించారు. ఈ ఏడాది డిసెంబర్ లో ఈ చిత్రం విడుదల కానుంది. అలాగేటైటిల్ లేని విక్రమ్ ప్రభు ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఆయిరం జెన్మంగల్ (దర్శకుడు ఎజిల్) -- డిసెంబర్ లో విడుదల కానుంది. కంటెంట్ ఓరియంటెడ్ చిత్రాలు.. వెబ్ సిరీస్‌ల ద్వారా విపరీతమైన పాపులారిటీ తెచ్చుకున్న కామాక్షి భాస్కర్ల, తన డీప్ పెర్ఫార్మెన్సెస్‌తో మంచి నటిగా గుర్తింపు పొందారు. ఇటీవల విడుదలైన అగధ చిత్రంతోను కామాక్షి పేరు మార్మోగింది. తనదైన ఫియర్‌లెస్ యాటిట్యూడ్ తో ఆకట్టుకోవడం ఈ భామ ప్రత్యేకత.బిగ్‌బాస్ ద్వారా వెలుగులోకి వచ్చి... గ్లామర్ పాత్రలతో పాటు సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండే దివి వద్యత పలు చిత్రాలలో కీలక పాత్రలు పోషిస్తూ తన కెరీర్‌ను మలుచుకుంటున్నారు. యూత్ ఫుల్ లవ్ స్టోరీలు .. డిజిటల్ కంటెంట్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న శ్రీ గౌరి ప్రియ, వరుస ప్రాజెక్ట్‌లతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటున్నారు. -పెదకాపు 1- వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తన అభినయంతో ఆకట్టుకున్న శివానీ నాగరం ప్రస్తుతం కొన్ని క్రేజీ ప్రాజెక్ట్‌లలో ఆఫర్లు దక్కించుకుంటూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్నారు. మరోవైపు ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్న తెలుగమ్మాయి మానస వారణాసి గ్లామర్ ప్రపంచంలో తన అందచందాలతో పాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యకలాపాలతోనూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965